వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 8, మార్చి, 2023
16 పేజీలు

## లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణంలో పాల్గొన్న మంత్రి



16లో..

# ఐటిడిఏ ఏం చేస్తున్నట్లో?




అమ్మతల్లి సోకి విద్యార్థుల విలవిల

ఆశ్రమ పాఠశాలలో విజృంభిస్తున్న అమ్మతల్లి

నిద్రమత్తులో ఐటిడిఏ విద్యావిభాగం అధికారులు

2 లో..



తాడ్వాయి, ప్రభాతవార్త :
ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలంలో ఆశ్రమ పాఠశాలల్లో అమ్మతల్లి సోకి విద్యార్థులు విలవిల లాడిపోతున్నారు. వారం రోజులు గడుస్తున్నప్పటికి ఐటిడిఏ అధికారులు ఏం చేస్తున్నట్లో అని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. తాడ్వాయి మండలంలోని ఇప్పటికే నాలుగు పాఠశాలల్లో అమ్మతల్లి సోకి విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ఈ విషయం దావణంలా అన్ని గ్రామాలకు తెలిసింది.



# గాడి తప్పిన.. విద్యా విధానం

వివరాలు 2 లో..


ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్:
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే నెల మొదటి వారం నుండి జరగబోయే 10వ తరగతి పరీక్షల లో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధిం చాలని విద్యాశాఖ మంత్రి డీఈవోలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 15వ తేదీ నుండి మొదలు అవుతున్న ఇంటర్ పరీక్షలు పూర్తి అయిన అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలు మొదలు కానున్నాయి. ఈ పరీక్షలలో ప్రభు త్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని, కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ఉత్తీర్ణత శాతం ఉండా లని

పది తప్ప .. ప్రాథమిక విద్యపై పర్యవేక్షణ కరువు

నూరు శాతం ఉత్తీర్ణత కోసం అధికారుల ఒత్తిడి

పని ఒత్తిడితో అనారోగ్య భారిన పడుతున్న ఉపాధ్యాయులు

సబ్జెక్టుపై పట్టు లేకుండా నూరు శాతం ఉత్తీర్ణత సాధ్యమేనా ..?



# వైద్యులు ఉన్నా లేనట్టే?




2 లో..

గిరిజన ప్రాంత ప్రజలకు అందని వైద్యం

ఏజెన్సీ మహిళల అవస్థలు

పట్టించుకొని పాలకులు

ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త:
ములుగు జిల్లా ఏటూర్ నాగారం సామాజిక వైద్యశాలలో మెరుగైన సౌకర్యాలు, వైద్య సిబ్బంది, వైద్య అధికారులు ఉన్నప్పటికీ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో రోజుకు ఒకే ఒక్క వైద్య అధికారి విధులు నిర్వహించే విధంగా చీకటి ఒప్పందం చేసుకుని, వంతుల వారిగా విధులు నిర్వహిస్తున్నారు.

# ఇద్దరు మహిళలు దుర్మరణం



8 లో..



## మహిళల హక్కులకు భంగం వాటిల్లకుండా ఐక్యంగా ముందుకు సాగాలి

**మహిళల సాధికారితే లక్ష్యంగా ఐక్యంగా ముందుకు సాగాలి.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభాతవార్తతో అధికారిణి, మహిళా ప్రజాప్రతినిధి.. వైస్ ఎంపీపీ సూదిరెడ్డి స్వప్న, డిప్యూటీ తహసిల్దార్ జరుపుల మమత**





గోవిందరావుపేట, ప్రభాతవార్త : మహిళా హక్కులకు ఎట్టి పరిస్థితుల్లోను ఎలాంటి భంగం వాటిల్లకుండా కాపాడుకునేందుకు ఐక్యంగా ముందుకు సాగాలని మండల పరిషత్ కార్యాలయం ఉపాధ్యక్షురాలు సూదిరెడ్డి స్వప్న అన్నారు. మంగళవారం మండలంలోని లక్ష్మవరం పంచాయతీ దింపల్లెగూడెం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభాత వార్తతో వైస్ ఎంపీపీ స్వప్న మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో జిల్లాలో మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిరోజు ఎక్కడో ఒక చోట మహిళలకు అన్యాయం జరుగుతూనే ఉందని, మహిళల చట్టాలను, హక్కులను ప్రభుత్వాలు ఖచ్చితంగా తూచా తప్పకుండా అమలు పరచకపోవడం వల్లే ఇలాంటి సంఘటనలు పదే పదే తలెత్తుతున్నాయని న్నారు. మహిళా చట్టాలను, హక్కులను పరిరక్షించేందుకు మహిళలంతా ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. భారతదేశంలో పోల్చుకుంటే మన తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం మహిళలకు మరింత ప్రాధాన్యత కల్పిస్తోందని, ఎన్నో సంక్షేమ పథకాలను మహిళల కొరకు అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. విద్య, వైద్యం, రాజకీయ ప్రతి రంగంలోని ఇప్పుడు ఉన్న సామాజిక పరిజ్ఞానంతో మహిళలు పోటీపడుతూ ఔరా అనిపిస్తున్నారని అన్నారు. తల్లిదండ్రులు గతంలో ఉన్న ఆడపిల్ల అనే ఉదార స్వభావాన్ని పారద్రోలి కొడుకుల కంటే ఆడపిల్లలే నయం అన్నట్లు కాలం స్థితిగతులను మార్చేస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో మరింత ప్రయోజన కార్యసీరులుగా ఎదిగే దేశ భవిష్యత్తులో కీలక భూమిక పోషిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు.

**మహిళల సాధికారితే లక్ష్యంగా ఐక్యంగా ముందుకు సాగాలి**

మారుతున్న కాలానికి అనుగుణంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ సహాయంతో మహిళ సాధికారతే లక్ష్యంగా మహిళలంతా తమ హక్కుల కోసం ఐక్యంగా ముందుకు సాగాలని గోవిందరావుపేట మండల డిప్యూటీ తహసిల్దార్ జర్పుల మమత అన్నారు. ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం ప్రభాతవార్తతో ఆమె మాట్లాడారు. సమాజంలో ప్రతి మహిళ ఒక గృహిణి మాత్రమే అనే పదానికి తావు లేకుండా అందరూ సమానమే అని నిరూపిస్తూ ప్రతి రంగంలోను మహిళలు ప్రథమ స్థానంలో రావాలని ఆకాంక్షించారు. ప్రధానంగా సమాజంలో ఆర్థిక సానసిక బలహీనతలను అధిగమిస్తూ ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకొని పోటీ తత్వం పెంచుకుని నిరూపించుకుని అబల కాదు సబల అని సమాజం చెప్పుకునే విధంగా ఉండాలన్నారు. రాజ్యాంగ పరంగా సంక్రమించిన హక్కులను పాలన ప్రభుత్వాలు పక్కాగా అమలు చేసే విధంగా అన్యాయం జరిగితే ప్రతి ప్రాంతంలో సంఘటితంగా ఎదుర్కోవాలి సూచించారు. మహిళల మాన, ప్రాణ తదితర భద్రత కోసం చట్టాలను మరింత కట్టుదిట్టంగా అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆమె కోరారు. తల్లిదండ్రులు, పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులకు సోదర భావాన్ని అలవర్చే విధంగా నైతిక విలువలపై శిక్షణ నేర్పించి ఇవ్వాలన్నారు. ఇప్పుడే వారి పట్ల వేరే భారాలు తొలగి మహిళలను ఆడపిల్లలను ఎలా గౌరవించాలని అనే పదానికి అర్థం తెలుస్తుందన్నారు. డాక్టర్ ప్రీతి విషయం చాలా బాధకరమని, మరో సంఘటనకు తావు లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, ఇలాంటి సంఘటన పట్ల మానసికంగా ఆత్మస్థైర్యాన్ని కూడగట్టుకుని ఇలాంటి సంఘటనలను ఎదుర్కోవడానికి సంసిద్ధంగా ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సర్పంచ్ స్థాయి నుండి మొదలుకొని భారత రాష్ట్రపతి ద్రౌపతిముర్ము వరకు ఉన్నత స్థాయిలో ఉన్న మన భారత ప్రభుత్వం రక్షణ రంగంలో కూడా అన్ని స్థానాల్లో మహిళలను వారి సామర్థ్యాన్ని బట్టి భర్తీ చేస్తూ మహిళలు సమానమైన అంటూ సంకేతాలు పంపిస్తున్నారని అన్నారు. ప్రభుత్వాలు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని అన్ని రంగాల్లో ఉన్నటువంటి అన్ని రకాల వకాశాలను పునికి పుచ్చుకుని ధీటుగా ముందుండాలని, మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## ఐటిడిఏ ఏం చేస్తున్నట్లో?



(మొదటి పేజీ తరువాయి..)

ఆశ్రమ పాఠశాలల్లో అమ్మతల్లి విజృంభన చేస్తుంది. అమ్మతల్లి సోకిన విద్యార్థులను సిక్ రూములలో ఉంచుకున్నారు. తరగతి గదులకు వెళ్ళనివ్వకుండా జాగ్రత్తలు చూస్తున్నారు. అయినప్పటికి చాలా పాఠశాలల్లోకి అమ్మతల్లి ప్రబలడం 5 నుండి 10వ తరగతి విద్యార్థుల వరకు విలయతాండవం చేస్తుంది. ఈ విషయంపై వైద్యాధికారులు స్పందించి మేడారం, నార్లాపురం, కాల్వపెల్లి గ్రామాలలో పర్యటించారు. ఆశ్రమ పాఠశాలలపై పర్యవేక్షణ చేయాల్సిన ఐటిడిఏ విద్యావిభాగం అధికారులు పట్టించుకోకపోవడం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. విద్యార్థులకు అమ్మతల్లి సోకడం మునుపెన్నడూ లేదని, ఈ ఏడాదిలోనే పెద్ద మొత్తంలో సోకడం తలవట్టుకోవాలిన్స న పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఐటిడిఏ అధికారులు ఆశ్రమ పాఠశాలలను సందర్శించి అమ్మతల్లి సోకిన విద్యార్థులను పరిశీలించి తగిన విధంగా చర్యలు తీసుకోవాలని, మెరుగైన వైద్యం అందించాలని గిరిజన సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## వైద్యులు ఉన్నా లేనట్టే?

(మొదటి పేజీ తరువాయి..)

దీంతో ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వైద్య సదుపాయాలు పుష్కలంగా ఉన్నప్పటికీ వైద్య సిబ్బంది, వైద్యుల నిర్లక్ష్యం మూలంగా వైద్యులు అందుబాటులో లేకపోవడం, వంతులు వారిగా విధులు నిర్వహించడం పర్యవేక్షించాల్సిన హాస్పటల్ సూపరిడెంట్ హాస్పిటల్ వైపు కన్నెత్తి చూడకపోవడంతో ఏటూర్‌నాగారం సామాజిక వైద్యశాలలో ప్రసవానికి వచ్చే గర్భిణీ స్త్రీలు అవస్థలు పడుతున్న ఉన్నతాధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. అడవి గ్రామాలలో మెరుగైన్య వైద్య సేవలు అందించడంలో అధికారులు నిర్లక్ష్యం మూలంగా అడవి గ్రామాలలోని అమాయక గిరిజనులు అడవిలోనే ప్రసవాలు జరుగుతున్నా సంఘటనలు అనేకంగా చోటు చేసుకున్నాయి. అధికారులు, పాలకుల నిర్లక్ష్యం మూలంగా సౌకర్యాలు లేకపోవడం, వైద్యులు నిర్లక్ష్యం కారణంగా గర్భిణీ స్త్రీలు అడవులలో అంబులెన్స్‌లోనే ప్రసవాలు జరిగే పరిస్థితి దాపురించింది. వైద్య సిబ్బంది తను ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నా అడిగే వారు లేకపోవడంతో వారు ఆడిందే ఆటగా పాడిందే పాటగా నిర్వహణ కొనసాగుతూ ఉందని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఏజెన్సీ వైద్య సేవలు అందించే విధంగా చర్యలు చేపట్టాలని, వైద్య సిబ్బంది, వైద్య అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఏజెన్సీ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## గాడి తప్పిన విద్యావిధానం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వం నుండి జిల్లా విద్యాధికారులపై ఒత్తిడి పెరగడంతో జిల్లా అధికారులు స్థానిక, మండల ఎంఈవోలపై, ప్రధానోపాధ్యాయులపైన తీవ్ర ఒత్తిడిని తీసుకొస్తున్నట్లు సమాచారం. గత మూడు సంవత్సరాలలో కరోనా మహమ్మారితో పాఠశాలలు నడవక ఆన్‌లైన్ క్లాసులపై ఆధారపడి కుంటుపడిన విద్యావ్యవస్థ ఒక్కసారిగా 7వ తరగతి సగభాగం నుండి 10వ తరగతిలోకి అడుగుపెట్టిన విద్యార్థులకు సబ్జెక్టులపై పూర్తి అవగాహన లేక ఉపాధ్యాయులు చెప్పేది అర్థం కాక అయోమయో స్థితిలో తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారని, 8,9 తరగతుల యొక్క పాఠాలు 10వ తరగతి పాఠాలకు పునాదిగా ఉంటాయని, అటువంటి పాఠాలను అభ్యసించకుండా విద్యార్థులు 10వ తరగతిలోకి అడుగు పెట్టి ఉపాధ్యాయులు చెప్పేది అర్థం చేసుకోలేక, చదువులలో నైపుణ్యం సాధించలేక తీవ్ర ఒత్తిడికి లోనై అనారోగ్యానికి గురవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

**-పది తప్ప .. ప్రాథమిక విద్యపై పర్యవేక్షణ కరువు**

రాష్ట్ర ప్రభుత్వం నుండి మండల స్థాయి అధికారుల వరకు 10వ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలల వారీగా, మండలాల వారిగా, జిల్లాల వారిగా ముందుండాలని తపన పడుతున్నారే తప్ప విద్యార్థుల మానసిక స్థితిని పరిగణలోకి తీసుకుని వారిని ఆ దశగా విద్యనభ్యసించేటట్లు పర్యవేక్షణ జరగడం లేదని విద్యాసంఘాలు ఆరోపిస్తున్నాయి. నేడు అచ్చులు, హల్లులు రాని విద్యార్థులను నేరుగా 1వ తరగతి నుండి కరోనా అనంతరం 4,5వ తరగతులలో కూర్చోబెట్టి విద్యనభ్యసిస్తున్నారు. 4,5వ తరగతులకు పాఠాలు బోధించడానికి వచ్చే ఉపాధ్యాయులకు అచ్చులు, హల్లులు రాని విద్యార్థులకు ఏమి చెప్పాలో అర్థం కాక అయోమయానికి గురవుతున్నారు.

మరలా విద్యార్థిని మొదటి నుండి అచ్చులు, హల్లులు నుండి ప్రాథమిక స్థాయిలో విద్యను బోధించాల్సి వస్తుందని అనేక మంది టీచర్లు ఆవేదన చెందుతున్నారు. ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థుల యొక్క విద్యాబోధనపై పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు పూర్తిగా గాలికి వదిలి అకస్మాత్తుగా ఒక 10వ తరగతికి చేరుకున్న తరువాత విద్యార్థులపై అదనపు తరగతులు నిర్వహించి ఒత్తిడికి గురి చేయడం వలన ఫలితం ఏమిటని విద్యాసంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రభుత్వానికి విద్యార్థుల పట్ల పూర్తి నిబద్ధత ఉంటే ప్రాథమిక స్థాయి నుండే వారి విద్య గురించి పర్యవేక్షిస్తూ ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్యను బోధించడానికి అవసరమైన సౌకర్యాలను కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

**-నూరు శాతం ఉత్తీర్ణత కోసం అధికారుల ఒత్తిడి**

గత రెండు నెలల నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు మొదలగు వాటిల్లో 10వ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని అధికారులు ఒత్తిడి తేవడంపై ఉపాధ్యాయ సంఘాలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. గత 9 సంవత్సరాల నుండి మండల విద్యాశాఖాధికారులను నియమించకుండా సీనియార్టీ ప్రకారం ప్రధానోపాధ్యాయులనే మండలాల వారీగా మండల విద్యాశాఖాధికారిగా (ఎంఈవో)గా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం కాలం వెళ్లదీస్తుందని, దీనిపై ప్రశ్నిస్తే కోర్టులో వీటిపై కేసులు నడుస్తున్నాయనే దాటవేయు ధోరణి ప్రదర్శిస్తుందని ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ బాధ్యతలలోను, ఇటు వారి విధులు నిర్వహిస్తున్న పాఠశాలలోను పూర్తి స్థాయిలో పనిచేయలేక మానసిక ఒత్తిడికి లోనై అనారోగ్యభారిన పడుతున్నారని ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తు న్నాయి. అంతేకాక గత సుమారు 9 సంవత్సరాలు పైబడి నుండి బదిలీ లేకుండా ఒకే ప్రదేశంలో పనిచేపిస్తున్నారని ఆరోపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పదోన్నతులు లేని ఏకైక శాఖ విద్యాశాఖనే అని, పోలీసు శాఖలో కానిస్టేబుల్ స్థాయి నుండి డీఎస్పీ వరకు, రెవెన్యూ శాఖలో ఎల్‌డీసీ స్థాయి నుండి ఆర్‌డీవో వరకు పదోన్నతులు ఉండగా ఒక విద్యాశాఖలోనే ఉపాధ్యాయులుగా నియమించబడి ఉపాధ్యాయులుగానే పదవి విరమణ పొందుతున్న ఏకైక శాఖ అని ఉపాధ్యాయ సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు నూరు శాతం ఉత్తీర్ణతపై ఒత్తిడి తగ్గించి విద్యార్థుల మానసిక స్థైర్యం పెంపొందించే విధంగా సౌకర్యాలు కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

**-సబ్జెక్టుపై పట్టు లేకుండా నూరు శాతం ఉత్తీర్ణత సాధ్యమేనా ..?**

కరోనా కష్టకాలంలో అటకెక్కిన చదువులతో విద్యార్థులు నేరుగా ఏడవ తరగతి మధ్యభాగం నుండే 10వ తరగతిలో అడుగు పెట్టి వారు గతంలో చదివింది మర్చిపోయి కొత్తగా ఉపాధ్యాయులు చెప్పేది అర్థం కాక అయోమయ స్థితిలో ఉన్న విద్యార్థుల నుండి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని, ఉపాధ్యాయులపై ఒత్తిడి తీసుకురావడం ఎంత వరకు సమంజసం అని ఉపాధ్యాయ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. అధికారుల ఒత్తిడికి లోనై నూరు శాతం ఉత్తీర్ణత సాధించే క్రమంలో కొన్ని చోట్ల విద్యార్థులతో చూసి రాతలు రాయించే పరిస్థితులు తప్పవని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉపాధ్యాయులే దగ్గరుండి విద్యార్థుల చేత చూసి రాతలు రాపిస్తే రాబోయే రోజుల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాలు ఏ విధంగా కొనసాగుతాయో అర్థం చేసుకో వచ్చునని విద్యాసంఘాలు ఆరోపిస్తున్నాయి.

కార్పొరేట్ పాఠశాలల ర్యాంకులను చూసి, ప్రభుత్వ అధికారులు కూడా ధీటుగా, రాష్ట్రంలో కెల్లా అన్ని జిల్లాలో కన్నా మన జిల్లానే ఉత్తీర్ణత శాతం పెంచుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలో ర్యాంకులు రావాలని ఆరాట పడడం ఎన్ని తప్పులకు దారి తీస్తుందోనని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులలో ఫలితాల అనంతరం వచ్చే మెమోలను, ఒత్తిడిలను ముందే ఊహించి అనేక చోట్ల విద్యార్థుల తప్పుడు పనులకు ప్రోత్సహించే అవకాశం ఉన్నట్లు విద్యాసంఘాలు ఆరోపిస్తున్నారు.

# గంటల వ్యవధిలోనే తల్లి కుమారుడు మృతి

### పాపయ్యపేటలో అలుముకున్న విశాదచాయలు

**చెన్నారావుపేట, మార్చి 7, ప్రభాతవార్త**

కొన్ని గంటల వ్యవధిలోనే తల్లి కుమారులు మృతి చెందిన సంఘ టన విశాదకర సంఘటన మండ లంలోని పాపయ్యపేట గ్రామంలో నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామా నికి చెందిన అన్నెబోయిన రాదమ్మ (58) సోమవారం సాయంత్రం మృతి చెందిందన్నారు. కాగా ఈమె కుమారుడు అన్నెబోయిన స్వామి (45) ఆరోగ్యం బాగ లేకపోవడంతో ఆసుపత్రిలో చేర్పించారన్నారు. కుమారుడు ఆరోగ్యం బాగులేక పోవడంతో తల్లి మనస్థాపానికి గురై అకాల మరణం చెందిందన్నారు. కాగా విషయం తెలుసుకున్న బందువులు కుమారుడు స్వామిని ఆసుపత్రికి వెళ్లి ఇంటికి తీసుకొచ్చారన్నారు. అప్పటికే ఆరోగ్యం దెబ్బతినగా తల్లి మరణ వార్త విన్న కుమారుడు గుండెనొప్పి వచ్చి అకస్మాత్తుగా మృతిచెందారన్నారు.

**అలుముకున్న విషాదచాయలు....**

కాగా గంటల వ్యవధిలోనే తల్లి, తనయుడు అకాల మరణం చెంద డంతో గ్రామంలో విశాదచాయలు అలుముకున్నాయి. ఒకే కుటుంబం లో ఇద్దరు శవాలు ఒకే చోట ఉండ గా బందువులు కుటుంబ సభ్యులు బోరున విలపించగా, గ్రామస్తులు కంటి తడిపెట్టారు. బాదిత కుటుం బాన్ని ప్రభుత్వం ఆదుకొని అండగా నిలువాలని స్థాని కులు కోరుతు న్నారు. ఈ మేరకు గ్రామస్తులు మృతదేహాలపై పూల మాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.





# వైభవంగా శ్రీబాలాజీ వేంకటేశ్వరుని కళ్యాణం

**అన్నపురెడ్డిపల్లి, మార్చి 07, ప్రభాతవార్త**

వార్షిక బ్రహ్మోత్స వాలలో భాగంగా మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి వారి దేవాలయంలోభూదేవి, శ్రీదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామివారి కళ్యాణ ం మంగళవారం రాత్రి గం॥ 10.30 ని॥లకు అంగరంగ వైభవంగా మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు, వేలాదిమంది భక్తుల నడుమ జరిగింది. స్వామి వారికి వంశపారంపర్య ధర్మకర్తలైన కాళ్ళూరి వంశస్థులు శ్రీ కాళ్ళూరి శివరాజ్ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. జిల్లా లోని పలువురు ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వేలాది మంది భక్తులు అన్నప్రసాదాలను స్వీకరించారు. బ్రహ్మోత్స వాల సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. పలు స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు బ్రహ్మోత్స వాలలో సేవలను అందించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా డి.యస్పీ అబ్దుల్ రహమాన్ ఆదేశాల మేరకుసి.ఐ వసంతకుమార్ ఆధ్వర్యంలో ముగ్గురు యస్.ఐ ల పర్యవేక్షణలో ప్రత్యేక పోలీస్ బలగాలతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.





# సత్తుపల్లి టూ - కందుకూరు భారీ కార్ల ర్యాలీ





### అగ్ర భాగాన ఎంపీలు పార్థ సారథిరెడ్డి, రవి చంద్ర, ఎమ్మెల్యే

**సత్తుపల్లి, మార్చి 07, ప్రభాతవార్త:**

నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలం కందుకూరు గ్రామంలో వేంచేసి ఉన్న అతి పురాతన చరిత్ర గల శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్స వాల సందర్భంగా గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ మందపాటి వెంకటరెడ్డి తదితరులు ఏర్పాటు చేసినటువంటి ఒంగోలు జాతి ఎద్దుల బండ లాగుడు పోటీలు మరియు వాలీబాల్ పోటీలు గత మూడు రోజుల నుంచి అత్యంత వైభవంగా నిర్వహిస్తు న్నారు. జాతీయ స్థాయిలో ఒంగోలు జాతి ఎద్దుల పోటీలు, రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి వాలీబాల్ పోటీలు గత మూడు రోజుల నుంచి అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ పోటీల నిర్వహణకు గాను సత్తుపల్లి నుండి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నేతృత్వంలో సత్తుపల్లి క్యాంపు కార్యాలయం నుండి భారీ ఎత్తున కార్లు కందుకూరులోని నిర్వాహకులు ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం వరకు తరలి వెళ్లాయి. ఈ ర్యాలీకి అగ్ర భాగాన హెటిరో డ్రగ్ అధినేత, సాయి స్ఫూర్తిఇంజనీరింగ్ కళాశాల చైర్మన్, టిటిడి సభ్యులు, డా. బండి పార్థసారథిరెడ్డి, మరో రాజ్య సభ సభ్యులు వద్ది రాజు రవిచంద్రలతో పాటు జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్కె. రఫీ, మల్లూరు అంకం రాజు, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు వల్లభన్ పవణ్, ఎంపిపి దొడ్డా హైమావతి శంకర్‌రావు తదితరుల ఆధ్వర్యంలో ఈ కార్ల ర్యాలీ రేజర్ల, వేంసూరు, మర్లపాడు, వెంకటాపురంల మీదుగా క్రీడా ప్రాంగణమైన కందుకూరుకు చేరుకుంది. ర్యాలీకి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జగరకుండా కల్లూరు ఏసీపి బొజ్జా రామనుజం ఆధ్వర్యంలో సత్తుపల్లి టౌన్, రూరల్ సీఐలు టి. కరుణాకర్, సిహెచ్. హనోక్, ఎస్ఐ బి. రాముల పర్యవేక్షణలో ఈ కార్ల ర్యాలి ప్రశాంత వాతావరణంలో గమ్య స్థానానికి చేరుకున్నాయి. ర్యాలీలో కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, షేక్. చాంద్‌పాషా, అనీల్, నూతన ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, బిఆర్ఎస్ నాయకులు ఒగ్గు శ్రీనివాసరెడ్డి, తుంబూరు సర్పంచ్, ఉప సర్పంచ్ తుమ్మూరు సరస్వతి దామోదర్‌రెడ్డి, కాలినేని వెంకటేశ్వరరావు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



### ఉరివేసుకొని యువకుడి ఆత్మహత్య

**కేసముద్రం (ఇనుగుర్తి), మార్చి 7, ప్రభాతవార్త**



ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన గొట్టిగొర్ల మహేందర్ (30) అనే యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం జరిగింది. గ్రామ శివారులోని వారి పొలం వద్ద మహేందర్ ఓ చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు కేసముద్రం ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. గత కొంత కాలంగా తన కుమారుడు కడుపునొప్పితో భాధపడుతున్నాడని, ఆ భాధ భరించలేకనే ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి తండ్రి సోమయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

### ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

**భూపాలపల్లి రూరల్, మార్చి 7, ప్రభాతవార్త**



భూపాలపల్లి పట్టణ కేంద్రంలో రిలయన్స్ పెట్రోల్ బంకు వద్ద మంగళవారం రాత్రి సుమారు 8గంటలకు ప్రమాదవశాత్తు భూపాలపల్లికి చెందిన స్వీట్ హౌజ్ వ్యాపారి ప్రజాపత్ హస్తిమాన్ మృతి చెందాడు. ప్రమాదం జరిగిన చోటికి పోలీసుల చేరుకొని విచారణ చేపడుతున్నారు. ప్రమాదం ఏవిధంగా జరిగిందో ఎవరికి తెలియదని స్థానికులు తెలుపుతున్నారు. పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు సీసీ పుటేజీలను పరిశీలిస్తే పూర్తి వివరాలు తెలియాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యులకు సమాచారాన్ని చేరవేసినట్లు తెలిపారు.

### పివైఎల్ మహాసభలను విజయవంతం చేయండి

**కామేపల్లి, మార్చి 7 ప్రభాతవార్త:**



ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) ఖమ్మం జిల్లా 8వ,మహాసభలను ఏన్కూరు మండల కేంద్రంలో ఈ నెల 10వ, తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గొర్రెపాటి రమేష్,కోలా లక్ష్మీనారాయణ తెలిపారు.సభలు విజయవంతం కోరుతూ రూపొందించిన ప్రచార పోస్టర్లను కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో మంగళవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కోలా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పాలకులు యువతను నిర్వీర్యం చేస్తున్నారని, నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు.రోజురోజుకు నిరుద్యోగ సమస్య తీవ్రమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు కోలా దర్గయ్య,కోటి,బన్నీ,కోటేష్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### కార్నియా సేకరణ

**వైరా, మార్చి07,ప్రభాతవార్త:**

లయన్స్‌క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో మిట్టపల్లి శ్రీలక్ష్మి ప్రభుత్వ ఆసుపత్రిలో పరమపదించగా వారి కుటుంబ సభ్యులను సంప్రదించి మంగళవారం ఖమ్మం నేత్రనిధి ద్వారా కార్నియా సేకరించడమైంది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, రీజన సెక్రటరీ పెను గొండ ఉపేంద్రరావు, గజ్జల కృష్ణమూరినత, మిట్టపల్లి నాగి, మిట్టపల్లి శ్రీను, మిట్టపల్లి వెంకటేశ్వర్లు, గజ్జల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాన్ని తొలగించాలి..!

**కాటారం, మార్చి 7, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని గంగారం మూల మలుపులో గల వెంకటేశ్వర వైన్స్ మద్యం దుకాణాన్ని తొలగించాలని మంగళవారం ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. గంగారం గ్రామంలో కొనసాగాల్సిన మద్యం దుకాణాన్ని రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో కొనసాగిస్తున్నారని వారు ఫిర్యాదులో వెల్లడించారు. గంగారంలో ఉన్న మద్యం దుకాణాన్ని ఎలాంటి అనుమతులు లేకుండా గంగారం మూలమలుపులో నిర్వహిస్తున్నారని ఆరోపించారు. దీంతో ప్రమాదాల భారిన పడి, అందరికీ తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. కావున వెంటనే మద్యం దుకాణాన్ని తొలగించి న్యాయం చేయాలని వినతిలో పేర్కొన్నారు. ఎమ్మార్పిఎస్ అధ్యక్షులు మంథెన రాజసమ్మయ్య, ఉపాధ్యక్షులు



లింగాల రమేష్, కార్యదర్శి మంథెన శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు కల్వల సమ్మయ్య తదితరులు ఉన్నట్లు వారు ప్రకటనలో తెలిపారు.

# మండలంలో ఘనంగా హోళీ వేడుకలు..



**చిట్యాల, మార్చి 7, ప్రభాతవార్త**

మండలంలో హోళీ పండుగ వేడుకలను ప్రజలు, మహిళలు ఘనంగా జరుపుకున్నారు. హోళీ శుభాకాంక్షలు తెలుపుతూ రంగుల్లో తడిచిపోయారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో సిఐ పులి వెంట్ గౌడ్, ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్, సెకండ్ ఎస్ఐ శాఖాన్, కానిస్టేబుళ్లు హోళీ వేడుకల్లో పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని చల్లగరిగ, జూకల్, నైన్‌పాక, చింతకుంట రామయ్య పల్లి, చిట్యాల, నవాబుపేట, అలాగే పలు గ్రామాలలో ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, సర్పంచ్‌లు పూర్ణచందర్ రావు, కసిరెడ్డి సాయి సుధా-రత్నాకర్ రెడ్డి హోళీ వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కటుకూరి మొగిలి, ప్రధాన కార్యదర్శి ఆకుల హరీష్, కార్యవర్గ సభ్యులు వెల్దండి సత్యనారాయణ, చింతల మహేందర్, కోడెల సదానందం తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియాలో హోలీ సంబురాలు

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 7 ః**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా బంగ్లాస్ కాలనీలో హోలీ సంబురాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మణుగూరు ఏరియా జీఎం దుర్గం రాంచందర్ ఆధ్వర్యంలో ఏరియా అధికారులు, వారి కుటుంబ సభ్యులు రంగులు జల్లుకుని అత్యంత ఆనందంతో హోలీ వేడుకలు జరుపుకున్నారు. అందరూ రంగులు జల్లుకుని హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ





కార్యక్రమంలో ఏజీఎం డి.నాగేశ్వరరావు, ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, పీవోలు లక్ష్మీపతిగౌడ్, శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ వైభోగమే....శ్రీ శ్రీనివాసుని కళ్యాణమే..

**అశ్వాపురం,మార్చి07,ప్రభాతవార్త.**

మండల వ్యాప్తంగా ఒకేరోజు నాలుగుచోట్ల హిందువుల ఆరాధ్యదైవాల కళ్యాణాలు జరగడంతో భక్తులు పులకించిపోయారు. సంద్రలబోడు పంచాయతీలో వెలసిన స్వయంభూ శ్రీవెంకటేశ్వరస్వామి 17వ వార్షిక కళ్యాణం,గొందిగూడెం పంచాయతీలో వెలసిన శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణం,మల్లెలమడుగు-మొండికుంట మధ్యలో వెలసిన భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జునస్వామి కళ్యాణం,నెల్లిపాక బంజర పంచాయతీలోని టేకులగుట్టలో రాధా సమేత రుక్మిణి శ్రీకృష్ణ కళ్యాణాన్ని చావా



వెంకటరమణ బ్రదర్స్ ఆధ్వర్యంలో పురోహితులు వేదమంత్రాలతో అంగరంగవైభవంగా నిర్వహించారు.కళ్యాణాలకు భక్తులు వేలాదిగా తరలివచ్చారు.శ్రీ మల్లికార్జునస్వామి ఆలయంలో ఉదయం ధ్వజస్తంభ ప్రతిష్టాపనచేసి ,ఒంటిగంటకు అభిజిత్ లగ్నములో స్వామివారి కళ్యాణం ఘనంగా జరిపించారు.కళ్యాణాల అనంతరం అన్నదానం నిర్వహించారు. కళ్యాణా లకు పినపాక మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు,ఎంపీపీ ముత్తినేని సుజాత,స్థానిక సర్పంచులు,ప్రజాప్రతి నిధులు భక్తులు వేలాదిగా హాజరై మొక్కులు చెల్లించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ నిర్వహణ కమిటిసభ్యులు అన్ని ఏర్పాట్లు సమర్దవంతంగా నిర్వహించారు.

**గార్ల, మార్చి7 ప్రభాతవార్త:**

ప్రకృతి పరమైన వివిధ రంగులను, కుంకుమలను చల్లుకొని యువతి యువకులు, మహిళలు, ప్రముఖులు, నాయకులు, వివిధ గ్రామాలలోను, స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఎస్సై బాణోత్ వెంకన్న, పోలీస్‌సిబ్బంది మంగళవారం ఆనందోత్సవాల నడుమ రంగులహోళిని ఘనంగా జరుపుకున్నారు. ప్రతియేటా పౌర్ణమికి ముందు రోజు పరమేశ్వరుడు తన మూడోకన్ను తెరిసి కాముడిని భస్మీపటలం చేసినందుకు గాను ప్రతి యేటా హోలి ముందు రోజు రాత్రి కాముడిని దహనం చేయడం ఆనవాయితిగా వస్తుందని పురాణాలు చెపుతున్నట్లు ప్రముఖులు పెర్కోన్నారు. పిల్లలు వారం పాటు ఆడుకున్న హోలి కర్రలతోను, యువత, ప్రజలు పౌర్ణమి సోమవారం రాత్రి కాముడిని గడ్డితో బొమ్మను చేసి దహనం చేయడం మరుసటి రోజున హోళీ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది.




## ఘనంగా హోళీ పండుగ వేడుకలు..



**మహముత్తారం, మార్చి 7, ప్రభాతవార్త**

మహముత్తారం మండలంలో మంగళవారం హోళీ పర్వదినాన్ని పురస్కరించుకొని చిన్నా పెద్ద అనే తేడా లేకుండా రంగులు చల్లుకొని వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ..హోళీ ప్రజలందరిలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ హోళీ పర్వదినాన రంగులు చల్లుకుంటూ సందడిగా జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, మహిళలు, చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆనందోత్సవాలతో రంగుల హోలీ సంబురాలు



**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 7 ః**

మణుగూరు మండల ప్రజలు ఆనందోత్సవాలతో మంగళవారం హోలీ పండుగ ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఒక్కరు చిన్న పెద్ద తేడా లేకుండా హోలీ వేడుకల్లో మునిగిపోయారు. అందరూ రంగులు పూసుకుని ఆనందం పంచుకున్నారు. యువత ఆనందోత్సవంతో రంగులు జల్లుకుని కేరింతలు కొట్టారు. ఆయా పార్టీల, యూనియన్ల కార్యాలయాల్లో నాయకులు హోలీ సంబురాలు జరుపుకున్నారు. యువకులు, పిల్లలు ఆటాపాటలతో మస్తీగా ఎంజాయ్ చేసారు. మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు హోలీ సంబురాలు జరుపుకున్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, యూత్ నాయకులు, ప్రభుత్వ అధికారులతో కలిసి రంగులు జల్లుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మణుగూరు డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు, సీఐలు ముత్యం రమేష్, రాజగోపాల్, శ్రీనివాస్‌లతోపాటు ఎస్సైలు, సిబ్బంది హోలీ సంబురాలు జరుపుకున్నారు.

# ఒరుగల్లుపై పార్టీల నజార్

**-వీడని నీడల అగ్రనేతల పర్యటనలు**

**-ఎన్నికలు సమీపిస్తున్న వేళ... క్యాడర్‌లో జోష్ నింపేందుకేనా**

**-నేడు ఒరుగల్లుకు మళ్లి మంత్రి కేటీఆర్**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తర్వాత రెండో రాజధానిగా పిలువబడుతున్న చారిత్రాత్మకమైన రాజకీయ చైతన్యం కలిగిన ఒరుగల్లు జిల్లాపై ప్రధాన పార్టీల అగ్ర నేతలు ప్రత్యేకమైన దృష్టి సారించాయి. ఒరుగల్లులో వీడని నీడల పార్టీల అగ్రనేతల పర్యటనలతో ఒరుగల్లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రాజకీయం మరింతం హీటెక్కింది. వారంలో మంత్రి కేటీఆర్ ఒరుగల్లుపై ప్రత్యేక దృష్టి సారించి మూడు సార్లు పర్యటించి నేటి రాకతో మూడు సార్లు పర్యటించి వందల కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమాలు చేపడుతూ బహిరంగ సభలలో పాల్గొంటూ బీఆర్ఎస్ క్యాడర్‌లో మరింత జోష్ నింపుతున్నారు. గత పూర్వ వైభవం కోసం నిత్తేజంగా ఉన్న కాంగ్రెస్ క్యాడర్‌లో ఉత్సాహన్ని నింపడానికి, ఎలాగైన రాభోయే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి రావాలన్న నూతన ఉత్తేజంతో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి రాహుల్‌గాంధీ హాత్ సే హాత్ జూడో యాత్రలో భాగంగా ఒరుగల్లు జిల్లాలోనే ములుగు నియోజకవర్గంలో సమ్మక్క సారక్క సాక్షిగా జిల్లాలో యాత్ర ప్రారంభించడం మొదలుకొని ఒరుగల్లు కరీంనగర్ ఉమ్మడి జిల్లాల్లో పాద యాత్రలతో రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని నింపుతుండగా గతంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి తనయుడు మంత్రి కేటీఆర్ ముచ్చటగా మూడో సారి తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టడమే లక్ష్యంగా ఒరుగల్లు ఉమ్మడి జిల్లాలో వెంటమెంటనే వరుస పర్యటనలు చేస్తూ జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో అభివృద్ధి శంకుస్థాపనల కార్యక్రమాలకు బిజీబిజీ అవుతూ జిల్లా మంత్రులతో పాటు, ఎమ్మెల్యేలను నిత్యం ప్రజా క్షేత్రంలో ఉండేవిధంగా మంత్రి కేటీఆర్ వ్యూహరచన చేస్తూ వరుస పర్యటనలు చేస్తుండటంతో బీఆర్ఎస్ పార్టీ క్యాడర్‌లో మంత్రి కేటీఆర్ వరుస పర్యటనలు మరింత జోష్ నింపుతున్నాయి. కాగా తెలంగాణలో రాభోయే ఎన్నికల్లో అధికారాన్ని చేపట్టడమే దిశగా కమలం పార్టీ ఏదో ఒక పార్టీ కార్యక్రమం పేరుతో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌తో పాటు హుజురాబాద్ ఎమ్మెల్యే బిజెపి నేత ఈటల రాజేందర్, పలువురు బిజెపి ముఖ్య నేతలు, నియోజకవర్గ ఇంచార్జిలు ఆయా నియోజకవర్గాల్లో పర్యటిస్తూ సభలు సమావేశాలు నిర్వహిస్తూ బిజెపి శ్రేణులను సమయత్త పరుస్తుండటంతో జిల్లాతో పాటు ఆయా నియోజకవర్గాల్లో గ్రామాల్లో అప్పుడే ఎన్నికల సందడి నెలకొంది. తెలంగాణ రాష్ట్రం అవతరన నుండి రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి ఒరుగల్లు ఉమ్మడిజిల్లా పెట్టని కోటల ఉన్న విషయం విధితమే కాగా ఈ ఏడాది చివరిలో అసెంబ్లీ ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఆయా పార్టీల అగ్ర నేతలు, ఒరుగల్లు ఉమ్మడి జిల్లాలో వరుస పర్యటనలు చేస్తూ ఒరుగల్లుపై ఆయా పార్టీల అగ్రనేతలు దృష్టి సారించడం అధికార పార్టీ అభివృద్ధి సంక్షేమం పేరుతో నిత్యం ప్రజాక్షేత్రంలోకి అధికార బీఆర్ఎస్ పార్టీ వెళుతుండగా ప్రభుత్వంపై ఉన్న ప్రజా వ్యతిరేకతను ప్రజలకు వివరించడంతో పాటు తాము అధికారంలోకి వస్తే ప్రజలకు ఏమేం పనులు చేవడుతామో తమ ఎన్నికల మ్యానిఫెస్టోను కాంగ్రెస్ పార్టీ ప్రజలకు వివరించడానికి పలు నియోజకవర్గాల్లో పాయదాత్రతో ప్రజల్లోకి చొచ్చుక పోతుంది. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా ఒక్కసారి అవకాశాన్ని ఇవ్వాలని, కుటుంబ పాలనకు తగిన గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ ప్రజలకు పిలుపునిస్తుండటం అదే తరహాలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజన్ ప్రభుత్వం రావాలని అటు కేంద్రంలో అధికారంలో కొనసాగుతున్న బిజెపి పార్టీకి పట్టం కట్టాలని బిజెపి నేతలు స్ట్రీట్ కార్నర్ సమావేశాలతో ప్రజల్లోకి వెళ్లి బిజెపి పార్టీ ప్రచారం చేస్తుండగా మూడు ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీ అగ్రనేతలు పోరు జిల్లాలైన ఒరుగల్లు, కరీంనగర్ జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు ఈ ఏడాది 2020 చివరిలోపు వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వ్యూహ రచనలు చేస్తూ ఆయా పార్టీల అగ్రనేతలు ఆయా జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించాయి. దీంతో ఆయా జిల్లాలో అగ్రనేతల పర్యటనతో ఎన్నికల కోలాహలం కొట్టచ్చినట్లు కనిపిస్తుంది.

# మహిళా సంక్షేమానికి కేసిఆర్ ప్రభుత్వం పెద్దపీట

**- ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్**



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మహిళల సంక్షేమానికి అన్ని రంగాల్లో అభివృద్ధికి కేసిఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం చీఫ్‌విప్ హన్మకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని మహిళా మణులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. పశ్చిమ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో ఉన్న మహిళలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశం మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి కేసిఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని ఆయన తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వాలు కూడా మహిళల అభివృద్ధి పట్ల, వారి సంక్షేమం పట్ల, ప్రపంచ మహిళా దినోత్సవం నిర్వహించుకోవడం పట్ల సూతం చిత్తశుద్ధి కనవర్చలేదని ఆరోపించారు. అందుకు భిన్నంగా మన బీఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ వారికి అండగా నిలుస్తుందని ఆయన తెలిపారు. మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టీఆర్ఎస్, బీఆర్ఎస్ ప్రభుత్వంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో మహిళలంత సమిష్టిగా పండుగ వాతావరణంలా నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సంఘంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్, పశ్చిమ నియోజకవర్గ కో కన్వీనర్ తాల్లపెల్లి జనార్ధన్‌గౌడ్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.






## నేడు కాకతీయ యూనివర్సిటిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ: కాకతీయ యూనివర్సిటి ఆడిటోరియంలో 8 మార్చి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలు నిర్వహిస్తున్నట్లు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (ఆర్‌జేడీ) బి.ఝాన్సీ లక్ష్మీబాయి, హనుమకొండ, వరంగల్ జిల్లాల సంక్షేమ అధికారులు ఎం.సబిత, ఎం.శారధలు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి, కమీషనర్ భారతిహోళికెరి ఆదేశానుసారం రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని చారిత్రక ప్రాంతంలో నిర్వహిస్తున్నామని, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గిరిజన మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్, గౌరవ అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రత్యేక అతిథిగా విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్, చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఉమ్మడి వరంగల్ జిల్లా పార్లమెంట్ శాసన మండలి, శాసన సభ సభ్యులు, జిల్లా పరిషత్ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్, ప్రభుత్వ సలహాదారు, బాష సంస్కృతిక శాఖ సంచాలకులు, తదితరులు హాజరవుతున్నారని ఈ సందర్భంగా మహిళా సాధికారత కోసం సేవలు అందించిన 27మంది మహిళలకు విశిష్ట మహిళా పురస్కారం క్రింద లక్ష రూపాయలతో పాటు ప్రశంస పత్రం, జ్ఞాపికను అందజేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమి చైర్మన్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఉదయం 10.30లకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి సంబంధిత శాఖల అధికారులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## భారతీయ సంస్కృతికి చిహ్నాం హోలీ

**- కలెక్టర్ సిక్తాపట్నాయక్**



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ: హోలీ పర్వదిన వేడుకలు భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిభింబమని ప్రజలను ఐక్యతను చాటిచెప్పే చిహ్నాంగా విరజిలుతున్నదని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం ఆవరణలో వరంగల్ కలెక్టర్ గోపితో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాల్లో టీజీవో, టీఎన్‌జీవోలు, ఉపాధ్యాయులు, సీనియర్ సిటిజన్స్ వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. అధికారులతో కలిసి హోలి రంగులు చల్లడం అందరిని అలరించింది. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి సిద్దమైన రంగులనే వాడాలని చెరువులు నీటి కొలనుల్లో స్నానాలు చేసేటప్పుడు అతి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులకు, ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీడీఆర్‌డీఏ శ్రీనివాస్‌కుమార్, టీజీవో అధ్యక్షులు జగన్మోహన్‌రావు, మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ వ్యాప్తంగా ఘనంగా హోలీ సంబరాలు







**నర్సంపేట, మార్చి 7, ప్రభాతవార్త**

రంగుల హోళిని డివిజన్ ప్రజలు మంగళవారం ఎంతో సంబరంగా నిర్వహించుకున్నారు. ఆయా గ్రామాలతో పాటు పట్టణంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామీణ ప్రాంతంలో పిల్లలు, మహిళలు, యువతులు, ప్రజాప్రతినిధులు, ఒకరికొకరు రంగులు పూసుకొని సంబరాలు చేసుకున్నారు. అదే విధంగా పట్టణంలో అన్ని వర్గాల ప్రజలు హోలి పండుగను ఘనంగా నిర్వహించారు. పట్టణం లోని ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ సంపత్‌రావు ఆధ్వర్యంలో స్థానిక సిఐలు, పులి రమేష్, సూర్యప్రసాద్‌లు వేడుకలు నిర్వహించుకోగా టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకట నారాయణగౌడ్‌తో పాటు కౌన్సిలర్లు, శీలం రాంబాబు, అహ్మద్ పాషా, మినుముల రాజులు టిఆర్ఎస్ నాయకులు గంప రాజేశ్వర్‌గౌడ్, రావుల సతీష్‌లు ఏసీపీకి రంగులు చల్లి సంబరాలు నిర్వహించుకున్నారు. అదేవిధంగా బిజెపి పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్, నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపెల్లి నర్సింహరాములు, ఇతర నాయకులు వేడుకల్లో పాల్గొన్నారు. వివిధ వర్గాలకు చెందిన నాయకులు, యువకులు హోలి సంబరాలు నిర్వహించుకున్నారు.

**ఖానాపురంలో....**

మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో హోలీ పర్వదిన వేడుకలు అంబరాన్ని అంటాయి. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ తిరుపతికి, యువకులతో కలిసి హోలి వేడుకల్లో పాల్గొన్నారు. జడ్పిటిసి బత్తిని స్వప్న శ్రీనివాస్, ఉపసర్పంచ్ మేడిద కుమార్, ఎంపిటిసిలు కవిత, రామస్వామి, పూలు భారతి, టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్, పోశెట్టి, వార్డు మెంబర్ ఉక్కు రాజు, ఎడ్ల నాగార్జున్‌రెడ్డిలతో పాటు గ్రామ యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....**

మండలంలోని అన్ని గ్రామాలలో హోలి పర్వదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. గ్రామాలలోని యువత, ప్రజలు ఉదయం నుండే ఆయా రకాల రంగులు చల్లుకుంటూ హోలి వేడుకలు జరుపుకోవడంతో పాటు అలాయి బలాయ్ కార్యక్రమం చేపట్టారు. మండల కేంద్రంలోని యువత రంగులు పూసుకోవడంతో పాటు ఆనందంగా చిందులు వేశారు. పాటలు, డ్యాన్సులతో పండుగ రోజు హోరెత్తింది. మొత్తానికి మండలంలో హోలి పర్వదిన వేడుకలు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.

**దుగ్గొండిలో....**

మండలంలోని 34 గ్రామాల్లో చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా హోలి సంబరాలను ఘనంగా మంగళవారం జరుపుకున్నారు. వివిధ రంగులతో ఒకరిపై ఒకరు చల్లుకున్నారు. మహిళలు కూడా హోలి పూసుకుంటూ సంబరాలను జరుపుకున్నారు.

**చెన్నారావుపేటలో...**

మండల కేంద్రంలో హోలి పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం నుంచి చిన్న పెద్దా, తారతమ్యం లేకుండా హోలి వేడుకల్లో పాల్గొని ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. పలు కార్యాలయాల్లో, అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు ఈ వేడుకల్లో పాల్గొని అలాయ్ బలాయ్ చేసుకున్నారు. కుల, మత, జాతి విబేదాలు లేకుండా నిర్వహించుకునే హోలి సంబరాలు అంబరాన్ని అంటాయి.

**నెక్కొండలో....**

మండల వ్యాప్తంగా హోలి పండుగ సంబురాలు నిర్వహించుకున్నారు. నాయకులు, అధికారులు, మహిళా సంఘాలు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు



**ఖానాపురం, మార్చి 7, ప్రభాతవార్త**

ఎదురెదురుగా వస్తున్న వాహనాలు ప్రమాధవశాత్తు డీకొనడంతో పలువురికి గాయాలైన సంఘటన మండలంలోని మంగళవారి సబ్‌స్టేషన్ వద్ద మంగళవారం చోటుచేసుకుంది. ఎస్ఐ తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం హన్మకొండకు చెందిన పద్మ,పద్మావతి, సహజ్‌లు పని నిమిత్తం మహబూబాబాద్ వైపు వెళుతుండగా మహబూబాబాద్ నుండి నిర్మల్ వైపుకు వెళుతున్న మరో కారు ప్రమాధవశాత్తు డీకొన్నాయని తెలిపారు. ఈ సంఘటనలో పలువురికి గాయాలు కాగా వారిని పోలీసు వాహనంలోనే నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరళించినట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రారంభమైన లక్ష్మీనర్సింహస్వామి జాతర వేడుకలు



**చెన్నారావుపేట, మార్చి 7, ప్రభాతవార్త**

మండలంలోని పద హారుచింతల్‌తండా గ్రామ పరిధిలోని నక్కలగుట్ట లక్ష్మీనర్సింహస్వామి జాతర వేడుకలు మంగళవారం ప్రారంభబయ్యాయి. హోలి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారి జాతర వేడుకలు ఉదయం నుండే మొదలయ్యాయి. ఇందులో భాగంగా బోడమాణిక్యతండ సర్పంచ్ బోడ ఆనంద్‌నాయక్ జాతర వద్దకు చేరుకొని స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే వివిధ గ్రామాలు, గిరిజన తండాల నుండి భక్తులు తరళివచ్చారు. సర్పంచ్ వెంట తండావాసులు, బోడ రాజన్న, బోడ వెంకన్న, సునిల్, జంకర్, బన్ని తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో హోలీ సంబరాలు

**వేడుకలలో పాల్గొన్న పీవో, ఏఎస్పీ**



**ఏటూర్‌నాగారం, మార్చి 07, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. రంగు రంగ ుల కోలాహలంతో చిన్నా , పెద్దా తేడా లేకుండా హోలీ సంబరాలలో ముని గి తేలారు. రంగులు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ యువత ఉదయం నుంచి హోలీ సంబరాలలో పాల్గొన్నారు. ఈహోలీ వేడుకలలో స్థానిక ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అంకిత్ ఐఏఎస్, ఏఎస్పీ సంకీత్ , సీఐ రాజు తదితరులు పాల్గొన్నారు. ప్రెస్ క్లబ్ తరుపున పాత్రికేయులు హోలీ వేడుకలలో పాల్గొని పీవో అంకిత్, ఏఎస్పి సంకీత్‌లకు రంగులు చల్లుతూ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాములోరి కళ్యాణానికి పసుపు కొట్టడం, తలంబ్రాలు కలుపుతున్న భక్తులు



**ఏటూర్‌నాగారం, మార్చి 07, ప్రభాతవార్త:**

భద్రాద్రిలో త్వరలో జరగనున్న శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణానికి పసుపు కొట్టడం మరియు తలంబ్రాలు కలిపే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏ టూర్‌నాగారానికి చెందిన భక్తులు వంగూరి శారద, వెంగల మహాలక్ష్మీ, బండపల్లి సుష్మ, కన్నోజు కృష్ణవేణి,పోలోజు మంజుల తదితరులు పాల్గొన్నట్లు ఏటూర్‌నాగారం సాయిబాబా ఆలయ మాజీ చైర్మన్ జాస్తి శ్రీకాంత్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏటూర్‌నాగారం భక్తుల ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాల నుంచి శ్రీ సీతారాముల కళ్యాణానికి గోటితో ఒడ్లు వలిచి తలంబ్రాలు అందిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.



# నర్సంపేట వార్త

## పేదోన్ని వంచిస్తూ... పెద్దోనికి వంత పాడుతున్న ప్రభుత్వం



**చెన్నారావుపేట, మార్చి 7, ప్రభాతవార్త**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదోడిని వంచిస్తూ.. పెద్దోనికి వంత పడుతుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జీ.నాగయ్య అన్నారు. మండలంలోని లింగగిరి గ్రామంలో గుడిసెలు వేసుకున్న ప్రాంతాన్ని పరిశీలించిన పిమ్మట తన ప్రసంగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్రంగా మండిపడ్డారు. తొమ్మిది సంవత్సరాలుగా పేదలను మభ్యపెడుతూ... పబ్బం గుడపుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇకనైనా బుద్ధితెచ్చుకొని ఇల్లు జాగలు లేని నిరుపేదలకు ఇంటి జాగతో పాటు నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటరాములు, సిపిఎం జిల్లా సభ్యులు నమిండ్ల స్వామి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి శారదలు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై వృద్ధుడు అత్యాచారయత్నం

**-పోలీసుల అదుపులో వృద్ధుడు**

**నల్లబెల్లి, మార్చి 7, ప్రభాతవార్త**

ఓ మైనర్ బాలికపై కన్ను మిన్ను కానని వృద్ధుడు హత్యాచారాయత్నానికి పాల్పడిన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నాగరాజుపల్లి శివారు పంతులు పల్లె గ్రామంలో చోటు చేసుకుంది. బాదిత బాలిక కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం నాగరాజుపల్లి శివారు పంతులుపల్లి గ్రామానికి చెందిన 8 సంవత్సరాల మైనర్ బాలిక తన ఇంటి సమీపంలో ఉన్న కిరాణం షాపు వద్దకు వెళ్లి బిస్కెట్ ప్యాకెట్ తీసుకొని వస్తున్న క్రమంలో ఈ బాలిక ఇంటి పక్కన ఉన్న ఇదే గ్రామానికి చెందిన గూడ రాజయ్య అలియాస్ రాజిరెడ్డి అనే 70 సంవత్సరాల వృద్ధుడు ఆ బాలికను ఇంట్లోకి తీసుకెళ్లి పల్లి గింజలు తినిపిస్తూ ఈ బాలికపై హత్యాచార యత్నానికి పాల్పడే క్రమంలో బాలిక తల్లి బాలిక కోసం వెతుకులాడే క్రమంలో ఆ బాలిక కేకలు వేస్తూ వృద్ధుడి ఇంట్లో నుండి బయటకు ఏడుస్తూ రావడం పలువురిని కంట తడి పెట్టించింది. ఈ సంఘటనపై బాలిక కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని వృద్ధుని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరళించినట్లు స్థానిక పోలీసులు పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు తరుచు జరుగుతున్నాయని మరోమారు పునావృతం కాకుండా ఉండాలంటే నిందితులను కఠినంగా శిక్షించడంతో పాటు బాలికలకు మహిళలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని పలు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

## ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-వైద్యాధికారి సరోజ**

**చెన్నారావుపేట, మార్చి 7, ప్రభాతవార్త**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నేటి నుండి ప్రారంభిస్తున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల మహిళలు ఉపయోగించుకోవాలని వైద్యాధికారి సరోజ పిలుపునిచ్చారు. ముఖ్యంగా లైంగికంగా వచ్చే అంటువ్యాదులు, మూత్ర నాళాలతో వచ్చే ఇన్ఫెక్షన్లు, గర్భకోశ, ముఖ ద్వారా ఇన్ఫెక్షన్లు, క్యాన్సర్, విటమిన్‌లోపం, పోషకాహారం, తదితర మహిళల సమస్యల పరిష్కారం కోసం ప్రతి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు నిర్వహించి అనుమానితులను జిల్లా ఆసుపత్రికి పంపిస్తామని తెలిపారు. పరీక్షల అనంతరం ఆరోగ్య సలహాలు అందించి మందులు పంపిణి చేయనున్నట్లు ఆమె తెలిపారు.

# దేశభవిష్యత్తు విద్యార్థులపైనే ఆధారపడి ఉంది

**బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమణారెడ్డి**

**విద్యార్థులను అభినందించిన సర్పంచ్ అశోక్**

వెంకటాపూర్, మార్చి 7, ప్రభాతవార్త : వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన జరుగుగా పరిశీలన నిమిత్తం వచ్చిన గ్రామ సర్పంచ్ మేడబోయిన అశోక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి, ఎంపీటీసీలు జంగిలి శ్రీలత, పోశాల అనిత వీరమల్లు, పీఏసీఎస్ చైర్మన్ కుమార స్వామి, హైస్కూల్ చైర్మన్ చీకుర్తి రమేష్ లు విద్యార్థి టీచర్లను అభినందించారు. ఆయా తరగతుల్లో విద్యార్థులకు బోధన చేస్తున్న విద్యార్థి ఉపాధ్యాయులను వారు పరిశీలించి అభినందించారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి మాట్లాడుతూ దేశభవిష్యత్తు విద్యార్థులపైనే ఆధారపడి ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సత్యేంద్రం, ఉపాధ్యాయులు ఓదెలు వేణుగోపాల్, నూనె ప్రవీణ, అడిచర్ల రాజయ్య, పోలు లావణ్య, కొంపల్లి జమున తదితరులు పాల్గొన్నారు.



# భూక్య జవహర్‌లాల్ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్

**హాజరైన జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి**

**నియోజకవర్గ కన్వీనర్ సిరికొండ బలరాం**

వెంకటాపూర్, మార్చి 7, ప్రభాతవార్త : వెంకటాపూర్ మండలంలో బిజెపి మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ ఉచితంగా నమోదు కార్యక్రమం బిజెపి మండల అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, బిజెపి ములుగు నియోజకవర్గం కన్వీనర్ సిరికొండ బలరాం ల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి



నరేంద్రమోడీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకంలో అనారోగ్యం బారిన పడిన నిరుపేదలకు వైద్యం అందించేందుకు ఆసరాగా ఉంటుందని తెలిపారు. ఆయుష్మాన్ భారత్‌తో దేశంలో ఏ కార్పొరేట్ ఆసుపత్రిలో నైనా అనేక ఆరోగ్య శ్రీ పథకంలో లేని రోగాలకు చికిత్స చేయించుకోవచ్చునని అన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి సభ్యునికొక్కంటికి రూ. 5 లక్షలు వరకు ప్రతి సంవత్సరం చెందేలా ఉంటుందని తెలిపారు. ఈ ఉచిత నమోదు కేంద్రాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కారుపోతుల యాదగిరి, శోభన్, రవీంద్రాచారి, శంకర్, కరుణాకర్ రెడ్డి, కిరణ్, విజయేందర్, రమేష్, దేవందర్, శ్రీశైలం, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



వెంకటాపూర్, మార్చి 7, ప్రభాతవార్త : ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల లో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల్లా ముస్తాబై విద్యార్థులకు పాఠాలు బోధించి ఒక్కరోజు పూర్తిగా పాఠశాలను నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా 5 వ తరగతికి చెందిన సిద్దు, పీఈటిగా భట్టు రిషి ఉపాధ్యాయులుగా సమన్వితశ్రీ, లిఖిత, రమ్య, అస్మ, శ్రావ్య, వర్షిత, సింధు, పూజిత, శ్రీపూజిత, ప్రేమ్‌జిత్, యశ్వంత్, సంజీవ్, సాయి, రేశ్వంత్, ప్రవీణ్, సాయి చరణ్‌లు విద్యార్థులకు సమర్థవంతంగా పాఠాలు బోధన చేశారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సత్యేంద్రం, ఉపాధ్యాయులు ఓదెల వేణుగోపాల్, నూనె ప్రవీణ్, అడిచర్ల రాజయ్య, పోలు లావణ్య, కొంపల్లి జమున విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## 10వ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**ఐడి కార్డులు అందించిన రమణారెడ్డి**

**గ్రామ సర్పంచ్ మేడబోయిన అశోక్**

వెంకటాపూర్, మార్చి 7, ప్రభాతవార్త : 10వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని బిఆర్ఎస్ వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి, అన్నారు. నల్లగుంట గ్రామానికి చెందిన శివజ్యోతి రియల్ ఎస్టేట్ అధినేత మండల రమణారెడ్డి 10 వేల రూపాయల వ్యయంతో విద్యార్థులకు ఐడి కార్డులు స్పాన్సర్ చేయగా, ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు అధ్యక్షతన సోమవారం జరిగిన వంపిణీ కార్యక్రమానికి రమణారెడ్డితో పాటు గ్రామ సర్పంచ్ మేడబోయిన అశోక్, ఎంపీటీసీలు జంగిలి శ్రీలత రవి, పోశాల అనిత వీరమల్లు, పీఏసీఎస్ చైర్మన్ కాసర్ల కుమార్, ఎస్ఎంసీ చైర్మన్ చీకుర్తి రమేష్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ఐడి కార్డులు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఎంత బాగా కష్టపడి చదివితే వారు అంత గొప్ప వారవుతారని తెలిపారు. పదవ తరగతి అనేది భవిశ్యత్తుకు పునాది వంటిదని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి భవిష్యత్తును రూపొందించుకోవాలని, తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు, ఎస్ఎంసీ సభ్యులు నరెడ్ల శోభ విజేందర్, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సత్యేంద్రం, ఉపాధ్యాయులు ఫిరోజ్, శ్రీనివాస్, కిరణ్, అంబేద కర్, మహేష్, జ్యోత్స్న, సాంబయ్య, నాగేందర్, రికార్డు అసిస్టెంట్ సత్యం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## టిఎన్జీవోస్ ఆధ్వర్యంలో మహిళలకు పోటీలు



ములుగు, మార్చి 7, ప్రభాతవార్త : ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ములుగు జిల్లా టీఎన్జీవోస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు రెండు రోజులు ఆటలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జ్ఞానేశ్వర్ ఠాకూర్ సింగ్ మాట్లాడుతూ నిత్యం పని ఒత్తిడిలో ఉన్న మహిళా ఉద్యోగులకు మానసికోల్లాసం కలిగించేందుకు క్రీడలు ఉపయోగ పడుతాయని అన్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోలు రాజు, మహిళా విభాగం అధ్యక్షురాలు చైతన్య, కార్యదర్శి మేఘన, టిఎన్జీవోస్ వైస్ ప్రెసిడెంట్ మహేందర్, అంగన్‌వాడీ టీచర్ల సంఘం అధ్యక్షురాలు సునీత,నాయకులు సరిత, వర్ష, జసింతా, శ్రీవాణి, సౌమ్యరెడ్డి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.




## ముస్లిం ఫెడరేషన్ ఏర్పాటు చేయాలి

**ఉద్యోగుల న్యాయవేదిక అధ్యక్షులు యాసిన్**

ములుగు, మార్చి 7, ప్రభాతవార్త :



ములుగు జిల్లా కేంద్రంలో సామాజిక ముస్లిం న్యాయ వేదిక జిల్లా అధ్యక్షులుగా ఎమీ . ఉస్మాన్ అధ్యక్షతన సోమవారం సమావేశ మయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన సామాజిక ఉద్యోగుల న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షులు యాసిన్ మాట్లాడుతూ ముస్లిం జానాభా భారతదేశంలో ప్రతి నగరంలో ఉన్నారని ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంలో సిపాయిల తిరుగుబాటులో ప్రాణాలు అర్పించారని తెలిపారు. ముస్లింల జానాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ముస్లింలు ఎంతగానో ఉద్యమించారని, టిఆర్ఎస్ పార్టీని గెలిపించిన ఘనత ముస్లింకు దక్కుతుందని అన్నారు. ముస్లింలు సామాజిక ఆర్థిక రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్నారని, వారి అభివృద్ధి కోసం ముస్లిం ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్డీ. యాసిన్‌ను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం న్యాయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్డీ. రఫతుల్లా, ఎమ్డీ. సర్వర్, యాకుబ్ పాషా, రషీద్ ఎక్బాల్, చాంద్ పాషా, కుతుబొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యం మెరుగ్గా ఉంది

**డా. అల్లెం అప్పయ్య**



ములుగు, మార్చి 7, ప్రభాతవార్త : ములుగు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మల్లంపల్లి లో నిర్వహిస్తున్న సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లో కొంత మంది విద్యార్థులు అనారోగ్యానికి గురై ఏరియా ఆసుపత్రిలో అడ్మిట్ కాగా వైద్యం అందిస్తున్న క్రమంలో మంగళవారం డీఎంఅండ్‌హెచ్ఓ డా. అల్లెం అప్పయ్య ఎనిమిది మంది పిల్లలను పరీక్షించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. ఆసుపత్రి సూపరిండెంట్‌ను పిలిపించి సరైన వైద్యం అందేలా చూడాలని సూచించారు. గురుకుల పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయులతో విడివిడిగా మాట్లాడారు. ఆదివారం పేరెంట్స్ విజిటింగ్ డే అయినందున వారు తెచ్చిన భోజనం చేసి అస్వస్థతకు గురయ్యారని టీచర్లు తెలిపారు. రెండు రోజులు పాఠశాలలో క్యాంపు నిర్వహించాల్సిందిగా వైద్య సిబ్బందికి ఆదేశించారు. హెల్త్ సిబ్బంది రాజయ్య, శ్రీలత తదితరులు ఉన్నారు.

## తెలంగాణ జాగృతిలో చేరికలు

ములుగు, మార్చి 7, ప్రభాతవార్త :



ములుగు జిల్లా భారత జాగృతిలో సోమవారం చేరికలు జరిగాయి. సామాజిక సేవకు రాలు, బహుముఖ ప్రజ్ఞాశాలి తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకు రాలు, మావోయిస్టు మాజీ నాయకురాలు పుర్రి స్వరూప అలియాస్ సంధ్య, పూసల మంజులలు చేరారు. వారిని జాగృతి ములుగు జిల్లా అధ్యక్షులు పోరిక రవీందర్ నాయక్ వారిని సాదరంగా ఆహ్వానించారు.

# పేద వర్గాలకు అండగా ఎర్ర జెండా

తొర్రూరు రూరల్, మార్చి 07,ప్రభాతవార్త



ఈ ప్రాంతంలో పేద ప్రజల పక్షాన నిరంతర పోరాటాలు చేసి సమస్యల పరిష్కారం కోసం కృషిచేసిన ఎర్రజెండా ప్రజలకు అండగా ఉంటుందని సీపీయం కేంద్రకమిటీ సభ్యుడు జి.నాగయ్య అన్నారు. మంగళవారం మండలంలోని గోపాలగిరి గ్రామంలో అమరజీవి వై.వెంకటయ్య ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని గ్రామంలో స్థూ పాన్ని ఆవిష్కరించారు. అనంతరం మండల కార్యదర్శి ఎండి యాకుబ్ అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వై.వెంకటయ్య విద్యార్థి దశనుండి వామపక్ష ఉద్యమాలకు ఆకర్షితుడై తుదిశ్వాస విడిచే వరకు సీపీయం పార్టీలో పనిచేసి పేద బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారం నిరంతరం కృషిచేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దర్మారపు శ్రీనివాస్, సీపీఐ రాష్ట్రకమిటీ సభ్యుడు తమ్మినేని విశ్వేశ్వర్‌రావు, జిల్లా పరిషత్ బీఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, సొసైటి చైర్మన్ కాకిరాల హరిప్రసాద్‌రావు, సీపీయం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు, రైతుసమితి సభ్యులు హనుమాండ్ల దేవేందర్‌రెడ్డి, సీపీయం నాయకులు సూర్నపు సోమయ్య, శెట్టి వెంకన్న, ఆంగోతు వెంకన్న, కందునూరి శ్రీనివాస్, బొల్లం అశోక్,వల్లపు మల్లయ్య, వెంకన్న, అలువాల వీరయ్య, ప్రజానాట్యమండలి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆనందోత్సవాల నడుమ హోలీ వేడుకలు

తొర్రూరు రూరల్,మార్చి07,ప్రభాతవార్త





కులమతాలకు అతీతంగా ఆనందోత్స వాల నడుమ జరుపుకునే హోలీ వేడుకల్లో ప్రజలు పాల్గొని ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. దానిలో భాగంగా మంగళవారం డివిజన్‌కేంద్రంతోపాటు వివిధ గ్రామాలల్లో రంగురంగుల హోలీ సంబరాలను వైభవంగా చిన్నాపెద్ద తేడా లేకుండా జరుపుకున్నారు. దీంతోపాటు బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ పెదగాని సోమయ్య మాట్లాడుతూ.. హోలీ భారతీయులు అత్యంత వైభవంగా జరుపుకునే పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా కార్యదర్శి పరుపాటి రామ్మోహన్‌రెడ్డి, పూసల శ్రీమాన్, బొమ్మ బోయిన కుమార్, ఫైండ్ల రాజేష్, నవీన్,రాజు,సుబ్రహ్మణ్యం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**దంతాలపెల్లిలో......**

దంతాలపెల్లి : ప్రతిఒక్కరు హోలీ సంబరాలల్లో పాల్గొని వివిధ రకాల రంగులతో ఒకరిపై ఒకరు చల్లుకుంటూ మండలకేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో హోలీ వేడుకలను కులమతాలకు అతీతంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొని ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ పాల్గొని మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా హోలీ పండుగ జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అలాగే ఈ వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నేటి బాలాజీ, పూర్ణచందర్, చందల శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి,రమేష్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు మహిళలు దుర్మరణం

-భూపతిపురం గొత్తెగూడెంకు చెందిన మహిళలు మృతి

-భర్తలను వదిలేసి తిరగడం బాగాలేదని పెద్దల మందలింపు

-రెండు రోజులుగా అదృశ్యం.. ఏరట్టం చెరువులో శవాలు

తాడ్వాయి, ప్రభాతవార్త:

ఇద్దరు గొత్తెకోయ మహిళలు భర్తలను వదిలేసి తిరుగుతున్నారని గొత్తెగూడెం పెద్దలు ఇద్దరు మహిళలు మడకం రమాదేవి, కల్తి విమలను మందలించారు. మనస్తాపానికి గురైన ఆ ఇద్దరు నాలుగు రోజుల నుండి కనిపించకుండా పోయారు. వారి మృతదేహాలు భూపతిపురం శివారులోని దేవుని గుట్ట వద్ద కనిపించాయి. మడకం లక్ష్మయ్య ఇచ్చిన ఫర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

## మూడనమ్మకాలతో చేతబడి,మంత్రాల్ని నమ్మొద్దు

### -ఎస్సై దాస సుధాకర్

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలంలోని సీతారాంపూర్ స్టేజీ సమీపంలోగల మిడ్‌మానేర్ బ్రిడ్జి రోడ్డు పక్కన నల్లటి గుడ్డలతో చుట్టి ఉన్న రెండు కుండలను చూసిన స్థానికులు మంత్రాలు, చేతబడులు చేసి అక్కడ పడవేసి ఉంటారని భయభ్రాంతులకు గురి అవుతున్న విషయం గురించి ప్రభాతవార్తలో మంగళవారం రోజున వచ్చిన వచ్చిన కథనానికి స్పందించిన చిగురుమామిడి ఎస్సై దాస సుధాకర్ ఘటన స్థలానికి వెళ్ళి అట్టి కుండలను ధ్వంసం చేసి అక్కడి నుండి తీసి పడేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మూడనమ్మకాలతో మంత్రాలు, చేతబడులను నమ్మవద్దని, అనారోగ్యం కలిగితే హాస్పిటల్‌కు వెళ్ళాలి కానీ మంత్రాల్ని నమ్మవద్దని, ఇలాంటి విషయంలో ఏవరైనా భయభ్రాంతులకు గురైనట్లు అయితే పోలీస్ స్టేషన్‌లో గానీ, డయల్ 100 సంప్రదించాలన్నారు.

## ఘనంగా హోళీ సంబరాలు

చిలుకూరు, మార్చి 7 ప్రభాతవార్త ;



మండలకేంద్రంతో పాటు వివిద గ్రామాలలలో కుల మతాలకతీతంగా హోళీ సంబరాలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు, యువత, మహిళలు రంగులు పూసుకున్నారు. కల్మష్యం లేని మనసులతో మస్కబారిన బతుకులకు కొత్త రంగులను జల్లుకుంటూ రంగోలి పండుగను జోరుగా నిర్వహించుకున్నారు. చిన్నారులు కోలాటాల చప్పట్లతో కాముని దాహనం చెశారు. హోళీ సందర్భంగా ఎంపిపి బండ్ల ప్రశాంతి కోటయ్య, జెడ్పీటిసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, ఎంపిడివో ఈదయ్య, తాహశీల్దా రాజేశ్వరిదేవి, వివిద సర్పంచ్‌లు ప్రజలకు హోళీ శుభాకాంక్షలు తెలిపారు.

### టియుటిఎఫ్ కార్యాలయంలో హోళీ సంబరాలు

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :

నిర్మల్ పట్టణంలోని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యాలయంలో హోళీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మురళీ మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ఉపాధ్యాయులకు హోళీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లక్ష్మి ప్రసాద్ రెడ్డి, రవికాంత్, నాయకులు ధర్మరాజు, ముత్తన్న, శరత్ రెడ్డి, శ్రీనివాస్, శివప్రసాద్, వీర పాల్గొన్నారు

# తొర్రూరు వార్త

## ఘనంగా హోళీ సంబరాలు

హాలియా, ప్రభాతవార్త, మార్చి 7:



అనుముల మండలంలోని గ్రామాల్లో హాలియా మున్సిపాలిటీలో హోళి సంబరాలను ఘనంగా నిర్వహించారు. కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా హోళి వేడుకలను యువకులు, చిన్నారులు, పెద్దలు రంగులు చల్లుకుంటూ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. హాలియా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే నోముల భగత్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సంబరాలను నిర్వహించగా, కౌన్సిలర్లు ఫోరం జిల్లా అధ్యక్షులు వర్ర వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, మున్సిపాలిటీలోని వార్డులో ప్రజలతో కలిసి రంగులు చల్లుకుంటూ అనందంగా హోళి సంబరాలను నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ సలహాదారులు వెంపటి శంకరయ్య, నల్లగొండ సుధాకర్, చెరుపల్లి ముత్యాలు, సురభి రాంబాబు, చాపల సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, నకిరేకంటి సైదులు, పెద్దిరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, సైదాచారి, చెన్నయ్య, కోటపాటి చిన్న, దుర్గారావు, మొగులయ్య, సురభి నరేందర్, సాతిని వసంత్‌కుమార్, గాయకవాడ దేవేందర్, మహేష్, బండి రమేష్, మల్లేస్, మనోహర్, గోపి, సాయి, చైతన్య, అశ్విన్, ప్రశాంత్, ఉదయ్, చరణ్, ప్రేమ్, మోహనాచారి, సోను, మహేష్, లక్ష్మి, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## మత సమరస్యానికి ప్రతీక హోలీ

మాడ్గులపల్లి, మార్చి 7 ప్రభాతవార్త:



మత సమరస్యానికి హిందు, ముస్లీంల నడుమ ఉన్నటు వంటి సోదరాభావానికి ప్రతీక హోలీ పండుగ అని మాడ్గులపల్లి మండల ప్రజా పరిషత్ కోఆప్షన్ మెంబర్ షేక్ మౌలాలి అన్నారు. హోలీ పండుగను మంగళవారం మాడ్గులపల్లి మండలంలోని తోపుచర్ల అగామోత్కూర్ గ్రామాలతో పాటు వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న, పెద్ద, ఆడ, మగ, పేద, ధనిక, కులం, మతం అనే తారతమ్యం లేకుండా ఒకరిపై మరొకరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేముల బక్కయ్య, భూపతి నరేష్, షేక్ సర్దార్, షేక్ హుస్సేన్ షరీఫ్, షేక్ రషీద్, షేక్ మహిముద్, షేక్ అస్లాం, షేక్ సాజిబ్, షేక్ ఇమాం ఆలీ, షేక్ చోటా సర్దార్, షేక్ లతీఫ్, షరీఫ్, షేక్ మోదిన్, షేక్అక్బర్, షేక్ మేరాజ్‌పాషా, షేక్ రజాక్, షేక్ బాజి, అర్షద్, అజిమ్, అయాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఓరుగల్లులో మిన్నంటిన హోలి సంబరాలు

## రంగుల్లో మునిగితేలిన నగరవాసులు.. శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** గ్రేటర్ వరంగల్ మహానగరంలో మంగళవారం హోలి పండుగ సందర్భంగా సంబరాల్లో భాగంగా యువత కేరింతలతో రసాయన పదర్థాలు లేని వివిధ రకాల రంగులను పూసు కుంటూ బంధుమిత్రులతో కలిసి హోలి సంబరాలు ఆనందోత్స వాల మధ్య జరుపుకున్నారు. నగర వాసులు వయసుతో సంబంధం లేకుండా చిన్నారుల నుంచి పెద్దల వరకు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ పిల్లల కేరింతలు మిన్నంటిని సంతోషాలతో హోలి పండుగ ప్రశాంత వాతావరణంలో జరిగింది. వరంగల్ తూర్పు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలు డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి రంగులు పూసుకుంటూ హోలి సంబరాలు జరిగాయి. హోలి పండుగ సందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణి, తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ప్రజలందరికీ హోలి పండుగ శుభాకాంఓలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రసాయనాలు లేని రంగులు ఉపయోగించాలని చెడుపై విజయమే హోలి పండుగ ముఖ్య ఉద్దేశమని, కామదహనం అనంతరం జరుపుకునే ఈ పండగ ప్రజలందరి జీవితాల్లో సంతోషాన్ని నింపాలని వారు ఆకాంక్షించారు. నగరంలో ప్రత్యేక ఆకర్షణగా పెద్ద ఎత్తున 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ఆధ్వర్యంలో డివిజన్ ప్రజాలతో కలిసి హోలి సంబరాలు ఘనంగా నిర్వహించారు.

# దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది

## సామాజిక కార్యకర్త దేవి

**మామునూర్ ప్రభాతవార్త మార్చి 07:**
దేశంలో మహిళలకు అమ్మాయిలకు రక్షణ లేదని సామాజిక ఉధ్యమ కారురాలు పి.ఎ.దేవి అన్నారు. సోమవారం వరంగల్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజానాట్య మండలి రాష్ట్ర స్థాయి సాంస్కృతిక ఉత్స వాలకు పి.ఎ.దేవి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సంధర్బంగా ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడం తప్పా మహిళలకు ఒరిగిందేమి లేదని శ్రామిక మహిళలకు ఎలాంటి రక్షణ కల్పించకుండా కేంద్ర రాష్ట్ర ప్రభాత్వాలు చిన్న చూపు చూస్తున్నాయని అన్నారు. 24గంటలు ఇంటా బయట ఎంత పనిచేసినా సరైన గుర్తింపు లేదని సమాజంలో ఎన్నో విధాలుగా అవహేలనలు ఇబ్బందులు ఎదురుకుంటున్నారని అన్నారు. ఎన్ని దశాబ్దాలు గిడచినా మహిళలు వివక్షకు గురి అవుతున్నారని మహిళలకోసం రూపొందించిన చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంతో అభివృద్ధి చేందుతున్నామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వాలు మహిళలపై హత్యాచారాలు, వరకట్నం వేధింపులు, యాసిడ్ దాడులు, ఆడపిల్లల గర్బంలోనే శిశు మరణాలు ఆగడం లేదని అన్నారు. మహిళ రక్షణకు చట్టాల అమలుకు ప్రతి రంగంలో రిజర్వేషన్ అమలుకు పోరాటాలు నిర్వహించి సాధించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు వేముల ఆనంద్, రాష్ట్ర కార్యదర్శి కట్ల నర్సింహా, ప్రజానాట్య మండలి మాజీ జిల్లా కార్యదర్శి మాలోతు సాగర్, ఐద్వా జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల, జిల్లా కార్యదర్శి వళదాసు ధుర్గయ్య, అధ్యక్షులు దసరావు అనిల్, జిల్లా నాయకులు రమేశ్, రాజేశ్, కన్నా ప్రవీణ్, రవి తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి మనిషి జీవితం రంగుల మయం కావాలి

## టిజివో హన్మకొండ జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు



**వరంగల్ భ్రాతవార్త మార్చి 07:**
హోళీసంధర్బంగా ప్రతి ఒక్కరి జీవితం అందమైన రంగుల మయం కావాలని హన్మకొండ జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధ్యక్షుడు వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ ఎన్నమనేని జగన్‌మోహన్ రావు అన్నారు. ఈ సంధర్బంగా హన్మకొండ జిల్లా కలెక్టర్ భవన్‌లో కలెక్టర్‌తో పాటు ఉద్యోగులకు టిజివో నాయకులతో కలిసి ఉమ్మడి జిల్లాల ప్రజలకు శభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పండగల్లో కల్లా అతి ముఖ్యమైన పండగల్లో హోళీ పండగ ఒకటని సప్త వర్ణాల శోభితమైన సులక్షణమైన పండగ అని చిన్నా పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ కలిసి జరుపుకునే రంగుల మయమైన పండగ అని ఆన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ టిజివో అధ్యక్షుడు మరళీథర్ రెడ్డి, కార్యదర్శి డా.ప్రవాణ్ కుమార్, ఫణికుమార్, డిఆర్‌డివో శ్రీనివాస్ కుమార్, మేన శ్రీను, వెంకటేశ్వర్ రావు, అన్వర్ హుస్సేన్, మాధవి రెడ్డి, సురేశ్ కుమార్, నాగ నారాయణ, రాజేశ్ కుమార్, రవి, అస్నాల శ్రీనివాస్, సుధీర్ కుమార్, బాలు నాయక్, తదితతులు పాల్గొన్నారు.

# పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా హోలీ సంబరాలు

**ఖమ్మం కార్పొరేషన్, మార్చి 7, ప్రభాతవార్త ః**
కేరింతలు ఆనం దోత్స వాల మధ్య హోలి సంబురాలను పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా నిర్వహించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన హోలీ వేడుకలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ విష్ణు యస్ వారియర్ పోలీస్ సిబ్బందిపై రంగులను చల్లుతూ ఆట, పాటలతో ఆనందాన్ని పంచుకుంటూ నృత్యాలతో సందడి చేశారు. పోలీస్ కమిషనర్ హోలీ శుభాకాంక్షలతో ప్రారంభమైన సందడి వాతావరణం పోలీస్ బ్యాండ్ చప్పుళ్లతో హోరెత్తింది. ఆప్యాయత, అనురాగాలను పంచే హోలీ వేడుకల్లో కుటుంభీకుల మధ్య అన్యోన్యత, ఆందరూ ఆరోగ్యంగా ఉండాలని పోలీస్ కమిషనర్ ఆకాంక్షించారు. ఆనంతరం జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ కలసిన పోలీస్ కమిషనర్ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలో అడిషనల్ డీసీపీ ఏఆర్ కుమారస్వామి, ఏసీపీలు భస్వారెడ్డి, ప్రసన్న కుమార్, రవి ఆర్ఐ లు రవి, శ్రీనివాస్, సాంబశివరావు, శ్రీశైలం, సీఐలు, శ్రీధర్, సర్వయ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గోవింద రాజస్వామి డోలోత్సావము



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
ఓరుగల్లు చరిత్రకు నిలువెత్తు నిదర్శనంగా ఉమ్మడి జిల్లాలోనే ప్రముఖ ప్రసిద్ధిగాంచిన శ్రీగోవింరాజుల గుట్టపై వసంతోత్స వంలో భాగంగా ఆలయ ప్రధానార్చకులు శ్రీవరయోగుల శ్రీనివాసస్వామి వారి ఆధ్వర్యంలో స్వామివారి ఉత్స వ మూర్తులను ఆలయం నుండి మేళతాళాలు భాజాభజంత్రీలతో స్వామివారిని ఊరేగింపుగా గోవింరాజుల గుట్టపైకి స్వామి వారిని తీసుకువెళ్లి వివిధ రంగులతో హోలి మహోత్స వాన్ని ఘనంగా నిర్వహించి స్వామి వారి డోలోత్సా వములను ప్రారంభించారు. అనంతరం శ్రీగోవిందరాజస్వామి వారి ఉత్స వమూర్తులను భక్తులు మంగళహారధులతో ఊరేగింపుగా మళ్లీ ఆలయములో ప్రతిష్ట చేశారు. అనంతరం పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతాకుల సునీల్, గోశాల వ్యవస్థాపకులు అర్యకులు వరయోగుల స్వామి, జగన్నాథస్వామి, కిరణ్‌స్వామి, వెంకటేశ్వర్లు, జగన్నాథం, రాముస్వామి, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**తొర్రూరు రూరల్,మార్చి07,ప్రభాతవార్త**
అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే అన్ని ప్రాంతాలకు నిధులు కేటాయిస్తూ పనులు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. నేడు డివిజన్ కేంద్రంలో జరుగనున్న పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్స వాలు, మహిళలకు వడ్డీలేని రుణాలు, కుట్టుమిషన్‌ల పంపిణీ ఇతర కార్యక్రమాలలో పాల్గొనేందుకు రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి



కల్వకుంట్ల తారకరామారావు రానున్న నేపథ్యంలో మంగళవారం డివిజన్ కేంద్రంలోని ఏర్పాట్లపై అధికారులో సమీక్షించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్స వాలు చేయడం జరుగుతుందని తెలిపారు. సభ జరిగే ప్రాంతాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. ఈ సమీక్షలో మంత్రి వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# హోలీ సంభరాల్లో భవన నిర్మాణ కార్మికులు



**భీమదేవరపల్లి ప్రభాతవార్త మార్చి 07:**
మండల కేంద్రంలోని భవన నిర్మాణ కార్మికులు మంగళవారం రోజున జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రలోని కొత్తకొండ, భీమదేవరపల్లి, గట్టు నర్సింగాపూర్ తదతర గ్రామాల నిర్మాణ రంగాల కార్మికుల పిల్లలు యువకులు పెద్దలు సంయుక్తంగా సహజ సిద్దమైన రంగులతో హోలీ నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్న గ్రామాల ప్రజలకు ఎంపిపి జక్కుల అనిత రమేశ్, జడ్పిటిసి వంగ రవి, ముల్కనూర్ గ్రామ సర్పంచ్ మాడుగు కొంరయ్య తదితర ప్రజాప్రతినిధులు మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల భవన నిర్మాణ రంగాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన రోజు వేడుకల్లో చిలువేరు రాజేందర్



**మామునూర్ ప్రభాతవార్త మార్చి 07:**
భవన నిర్మాణ రంగాల కార్మికుడు అభినవ్ కలర్స్ అండ్ పెయింటింగ్ ప్రోప్రైటర్ బాస్కుల కృపాధానం పుట్టిన రోజు వేడులకు బిఎన్ఆర్‌కెఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చిలువేరు రాజేంధర్ ముఖ్య అతిధిగా పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మధర్ తెరెసా చారిటబుల్ ట్రస్ట్ లోని అనాధ పిల్లలకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిలువేరు ప్రశాంత్, కుసుమ హరీష్, శివ, రాకేశ్, ప్రేమ్ రాజ్, ప్రవీణ్, రాకేశ్, నిశాకర్, శ్రీకాంత్, అరవింద్, శివమణి, రాహుల్, బన్నీ, సిధ్దు, మరళీకృష్ణ, బిట్టు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనే కేసీఆర్ లక్ష్యం

**-ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**

**స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి7 ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ మహిళలకు పెద్దపీట వేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. స్టేషన్‌ఘన్ పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఎమ్మెల్యే సీడీపీ నిధుల నుంచి రూ.12లక్షలు, వరంగల్ లోకల్ అథారిటీస్ ఎమ్మెల్సీ పోచం పల్లి శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి మంజూరైన రూ.45లక్షలు అంచనా వ్యయంతో చేపట్టిన నూతన అంతర్గత సీసీరోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే రాజయ్య మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ పల్లెల్లో మౌళిక సదు పాయాల కల్పనతోపాటు గ్రామా లను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేం దుకు బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మండలం లోని ఆయా గ్రామాలకు ఎంజీఎ న్ఆర్ ఈజీఎస్ నిధుల నుంచి మంజూరైన సీసీరోడ్ల పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. అదేవిధంగా ఘన్‌పూర్‌కు 210 డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయించడం జరిగిందని కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల పనులు నత్తనడకన నడుస్తున్నాయని తెలిపారు. త్వరగా నిర్మాణం పనులు పూరినత చేయాలని కాంట్రాక్టర్ను మందలిం చడం జరిగిందని పేర్కొన్నారు. మంత్రి దయాకర్‌రావు అటు పాలకుర్తికి, ఇటు స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాలను తన రెండు కళ్ళలెక్క చూసుకుంటు నిధులు మంజూరు చేస్తున్నార న్నారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులనుంచి చేపట్టే ప్రతి పనిని కూడా ఈనెల 31లోపు పూర్తి చేయడమే కాకుండా



అందుకు సంబంధించిన ఎంబి రికార్డు చేయించుకున్నట్లయితే జూన్ నెలవరకు డబ్బులు రావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతీ పనిని కూడా నాణ్యతలోపం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ప్రజాప్రతినిధులను, అధికారులను ఆదేశించారు. నేడు డివిజన్‌కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపులోజరగబోయే నియోజకవర్గ స్థాయి మహిళా దినోత్సవ కార్యక్ర మాన్ని దిగ్విజయం చేయాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీకందుల రేఖగట్టయ్య, సర్పంచ్ టి.సురేష్‌కుమార్, ఎంపీటీసీ గన్ను నర్సింహులు, మునిగెలరాజు, మండలాధ్యక్షుడు మాచర్ల గణేష్, వార్డుసభ్యురాలు బొల్లు లక్ష్మీ, జిల్లానాయకులు పసునూరి దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# కేటీఆర్ సభను విజయవంతం చేయాలి



**పాలకుర్తి, మార్చి7 ప్రభాతవార్త :** మహబూబాద్ జిల్లా తొర్రూరులో జరిగే కేటీఆర్ సభను విజయ వంతం చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ జిల్లా పార్టీ అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి పిలుపుని చ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని క్యాంపు కార్యాల యంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖమంత్రి కేటీఆర్ పలు అభివృద్ధి పనులకు శంకు స్థాపన ప్రారంభోత్సవాలు చేయ నున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు, సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. సమావేశంలో ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, మండలపార్టీ అధ్యక్షుడు పి.నవీన్, ముస్కు రాంబాబు, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

## నేటి ఉత్సవాలను విజయవంతం చేయాలి

**జనగామ టౌన్, మార్చి7 ప్రభాతవార్త :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని జిల్లాలో నేడు(బుధవారం) చేపట్టే ఉత్సవాలను విజయవంతం చేయాలని డీఆర్‌డీఏ పీడీ జి.రాంరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా బుధవారం మధ్యాహ్నం రెండుగంటలకు జనగామ జిల్లా సూర్యాపేట రోడ్‌లోని భ్రమరాంబ గార్డెన్‌లో ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా ఉద్యోగులకు సన్మానం, క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, అభయహస్తం, వడ్డీలేని రుణాలు, స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ చెక్కుల పంపిణీ, మహిళా కౌన్సిలర్లు, మహిళా స్ట్రీట్ వెండర్స్‌లకు సన్మాన కార్యక్రమాలు గ్రామీణాభివృద్ధి సంస్థ, మున్సిపల్, మహిళా శిశుసంక్షేమశాఖ, సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. జిల్లాలోని మహిళలు అధికసంఖ్యలో పాల్గొని కారయక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఉత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ హాజరవుతారని తెలిపారు.

# కేటిఆర్ సభ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ఆరూరి

**పర్వతగిరి, మార్చి 7, ప్రభాతవార్త**

పర్వతగిరి మండలం ఎనుగల్ గ్రామానికి నేడు మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కేటిఆర్ రానున్న నేపథ్యంలో హెలిప్యాడ్, సభస్థలి, పార్కింగ్ స్థలాలు, ఇతర ఏర్పాట్లను బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిమ క్యాన్సర్ ఇనిస్ట్యూట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని కేటీఆర్ మహిళా దినోత్సవాన్ని ప్రారంభిస్తారని ఈ స్క్రీనింగ్‌ను మహిళలు ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



జనగామ వార్త

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన బాలరాజు



**స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి7 ప్రభాతవార్త :**

నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అనుచరుడు బొమ్మిశెట్టి బాలరాజును బీఆర్ఎస్‌పార్టీ చిల్పూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించినందుకు గాను ఎమ్మెల్యే రాజయ్యను బొమ్మిశెట్టి బాలరాజ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందచేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత బాలరాజు, చిల్పూర్ గుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, జిల్లా నాయకులు కేశిరెడ్డిపల్లి మనోజ్‌రెడ్డి, పోలెపల్లి రంజిత్‌రెడ్డి, రంగురమేష్, మాలోతు రమేష్‌నాయక్, గడ్డమీది వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ పండుగ



**జఫర్‌గడ్, మార్చి7 ప్రభాతవార్త :**

మండలంలోని అన్ని గ్రామాల్లో హోలీ పండుగ వేడుకను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. హోలీ పండుగను పురస్కరించుకుని యువకులు, చిన్నారులు, వివిధ పార్టీల నాయకులు ఒకరిపై ఒకరు వివిధ రంగులతో చల్లుకుని శుభాకాంక్షలు తెలుపుతు హోలీ పండుగ పర్వదినాన్ని జరుపుకున్నారు. ఈసందర్భంగా జఫర్‌గడ్ మండలకేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆర్యవైశ్యులు అత్యధికంగా పాల్గొని ఒకరిపై నొకరు వివిధ రంగులను చల్లుకుని ఆనంద ఉత్సవాల మధ్య హోలీ పండుగ వేడుకలను జరుపుకున్నారు.

## సోమన్న ఆలయంలో ఈనెల 15నుంచి హుండీలెక్కింపు



**పాలకుర్తి, మార్చి7 ప్రభాతవార్త :**

మండలకేంద్రంలోని స్వయంభు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఈ నెల 15న ఉదయం 10 గంటలకు హుండీ లెక్కింపు నిర్వ హించనున్నట్లు ఆలయ ఈవో నందూరి రజనీ కుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# హోలీ.. రంగేళీ..

**- రంగులమయమైన జనగామ - ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్న అధికారులు - డీజే సౌండ్స్‌కు స్టెప్పులేసిన డీసీపీ, సీఐ**









**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

హోలీ వేళ జనగామ జిల్లాకేంద్రం రంగులమయమైంది. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ రంగులతోనే ఉదయానికి స్వాగతం పలికారు. ఒకరినొకరు రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా గడిపారు. యువత గుంపులు గుంపులుగా బైక్‌లపై తిరుగుతూ స్నేహితుల ఇండ్ల వద్దకు వెళ్లి రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహిళలు సైతం తమదైన శైలీలో బ్యాచ్‌లు బ్యాచ్ లుగా వేడుకలు జరుపు కున్నారు. దీంతో పట్టణంలో ఎక్కడ చూసినా సందడి



వాతావరణం కనిపించింది. వివిధ రాజకీయ పార్టీల నాయ కులు, వివిధ శాఖల అధికారులు సైతం వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ చైర్‌పర్సన్ లకావత్ ధన్వంతి, డాక్టర్ లక్ష్మీనారాయణనాయక్ దంపతులు గిరిజనులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు.

**డీసీపీ కార్యాలయంలో..**

ముఖ్యంగా వివిధ సంఘాల, పార్టీల నాయకులు డీజీపీ కార్యాలయానికి వెళ్లడంతో ఆ కార్యాలయ ప్రాంగణం సందడిగా మారింది. డీసీపీ సీతారాం, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, సీఐ శ్రీనివాస యాదవ్‌కు అన్ని సంఘాల నాయకులు రంగులు పూసి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు తాకిడితో పాటు కార్యాలయంలో ప్రాంగణం లో డీజే సౌండ్స్ ఏర్పాటు చేశారు. ఆ చప్పుళ్లకు డీసీపీతో పాటు సీఐ స్టెప్పులేయగా వివిధ సంఘాల నాయకులు సైతం వారికి తోడ య్యారు. ఎప్పుడూ బాధితులతో కనిపించే డీసీపీ కార్యాలయం హోలీ వేళ నింగినంటే వేడుకలతో కొత్తగా కనిపించింది. శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం బిజీగా ఉండే పోలీస్ అధికారులు తెల్లని దుస్తుల్లో రంగులు అద్దుకుంటూ డ్యాన్సులతో గడపడం చూసిన వారంతా వారెవ్వా అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు.










## పాలకుర్తి వార్త

### రంగు ఎగిసె..మనసు మురిసె



**మణుగూరు రూరల్, మార్చి 07 ప్రభాతవార్త:**

మణుగూరు మండల కేంద్రంలో హోలీ పండుగ పురస్కరించుకొని చిన్నాపెద్దా తేడాలేకుండా, మహిళలు, యువకులు, ప్రజాప్రతినిధులు ఆనందోత్సాహాల నడుమ రంగులు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ..హోలీ సంబరాలు చేసుకున్నారు. పండగంటేనే సరదా, సంబరం, ఇక రంగుల మయంగా వీధులన్నీ మారాయి. ఒకరికి ఒకరు రంగు రంగుల కలర్‌లను పూసుకుని, ఆటపాటలతో హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మార్వాడీలు పట్టణంలో హోలీ సంబురాలతో సందడి చేశారు. క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే హోలీ వేడుకలు.. పినపాక శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు క్యాంపు కార్యాలయంలో హోలీ వేడుకలు జరుపుకున్నారు. మన సంస్కృతి, సాంప్రదాయలను పండుగలు చాటి చెబుతాయని, ఈ పండుగ ప్రజలందరీ జీవితాల్లో సంతోషాలు నింపాలని విప్ రేగా అన్నారు.

### ప్రశాంతంగా హోలీ వేడుకలు



**అశ్వాపురం, మార్చి07, ప్రభాతవార్త.**

మండల వ్యాప్తంగా పిల్లలు, పెద్దలు హోలీ వేడుకలను మంగళవారం ప్రశాంతంగా జరుపుకున్నారు. ఉదయంనుండే రకరకాల రంగులతో చిన్నా, పెద్ద తేడా లేకుండా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ రంగులు రాసుకున్నారు. యువకులు ఎక్కువగా కోడిగుడ్లతో ఒకరి తలపై ఒకరు కొట్టుకుంటూ ఉత్సాహంగా హోలీ వేడుకలు జరుపుకున్నారు. హోలీ వేడుకల అనంతరం స్నానాలకు గోదావరి లోతైన ప్రాంతాలకు వెళ్ళొద్దని పోలీసులు ముందస్తు హెచ్చరికలు జారీచేయడంతో యువకులు అటుగా వెళ్ళలేదు.

### మహిళలు అన్నింటిని ధైర్యంగా ఎదుర్కోవాలి -సీడీపీవో పి.జయలక్ష్మీ

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 7 :**



మహిళలు ధైర్యంగా అన్నింటిని ఎదుర్కోవాలని సీడీపీవో జయలక్ష్మి అన్నారు. ఆమె మణుగూరు అంగన్‌వాడీ కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఉద్దేశించి మాట్లాడారు. లింగ వివక్ష చూపకుండా పిల్లలను సమానంగా పెంచాలన్నారు. మహిళలు గృహ హింస, అత్యాచారాలు జరగకుండా ధైర్యంగా ఎదురించాలన్నారు. మహిళల హెల్ప్‌లైన్ 181 గురించి వివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుశీల, టీచర్ మల్లీశ్వరి, సావిత్ర తదితరులు పాల్గొన్నారు.

# హోలీ..రంగోలీ



పట్టణంలో ఉత్సాహంగా హోలీ సంబురాలు





భూపాలపల్లి, మార్చి07, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం హోలి పండగను పురస్కరించుకొని కలెక్టర్ భవేశ్‌మిశ్రా, అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి, ఇతర జిల్లా స్థాయి అధికారులు రంగులను చల్లుకొని హోలి పండుగను అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. అధికారులు డాన్సులు చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు పంచుకున్నారు. పట్టణంలోని భూపాలపల్లి మున్సిపల్ పరిధిలో సెగ్గెం వెంకటరాణిసిద్ధూ ఆధ్వర్యంలో కట్ల పూర్ణచందర్ తదితరులు రంగుల పండుగను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు రంగుల పండుగను ఘనంగా నిర్వహించుకొని శుభాకాంక్షలు తెలిపారు. భూపాలపల్లి పట్టణంలోని 23వ వార్డు కౌన్సిలర్ మేకల రజితమల్లేష్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో మహిళలు, యువకులు రంగులు చల్లుకుంటూ రంగుల పండుగ హోలీని అత్యంత సంతోషకర వాతావరణంలో జరుపుకున్నారు.





# హోళీ.. కేరింతల కేలి రంగోలి..

-ఘనంగా హోలీ సంబరాలు

టేకుమట్ల(భూపాలపల్లి రూరల్), మార్చి 7, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో, గ్రామాలలో ప్రతి సంవత్సరం నిర్వహించే హోలి పండుగను చిన్న పెద్ద, ముసలి, వయోభేదం లేకుండా ప్రజలందరూ వివిధ రకాలైన రంగులను పూసుకుంటూ ఆనందోత్స వాల మధ్య హోలీ పండుగను సంబరంగా నిర్వహించారు.



మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై చల్ల రాజుతో పాత్రికేయులు, ప్రజా ప్రతినిధులు, యువకులు, యువజన సంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, రంగులు చల్లుకుంటూ యువకులు కేరింతల నడుమ ఆలింగనం చేసుకుంటూ అట్టహాసంగా రంగుల పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మహేందర్ గౌడ్ సర్పంచ్ పొలాల సరోత్తం రెడ్డి, వర్తక సంఘ మండల అధ్యక్షులు బొడ్డు సదానందం, టీజేఎస్ మండల అధ్యక్షులు అందాల రమేష్ యువజన సంఘాల నాయకులు వర్తక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆశీస్సులతో అందరూ బాగుండాలి

-శాసనసభ్యురాలు గండ్ర వెంకటరమణారెడ్డి

టేకుమట్ల(భూపాలపల్లి రూరల్), మార్చి 7, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల రాఘవపూర్ శివారు గుట్టల్లో శ్రీలక్ష్మినరసింహ స్వామి కళ్యాణ మహోత్స వానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జెడ్పిచైర్‌పర్సన్, బిఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతిలు ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాఘవపూర్ గుట్టల్లో వెలిసిన శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయు రారోగ్యాలతో సుఖసంతోషా లతో విరాసిల్లుతూ ఉండాలని శ్రీ లక్ష్మి నరసింహస్వామి మనసారా కోరు కుంటున్నామని, రాబోయే రోజుల్లో శ్రీలక్ష్మినరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి



తిరుపతిరెడ్డి, రాఘవపూర్ సర్పంచ్ నందికొండ శోభారాణి మహిపాల రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఓటమి భయంతో ఎన్నికలు నిర్వహించని ప్రభుత్వం

భూపాలపల్లి, మార్చి07, ప్రభాతవార్త

సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహిస్తే ఓడిపోతామనే భయంతో టీబీజీకేఎస్ నాయకులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ఎన్నికలు నిర్వహించటం లేదని ఐఎన్‌టియుసి భూపాలపల్లి బ్రాంచ్ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య ఆరోపించారు. భూపాలపల్లి పట్టణంలోని బ్రాంచ్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణిలో కార్మికులు టీబీజీకేఎస్ పట్ల వ్యతిరేకత ప్రదర్శిస్తున్నారని, ఎప్పుడు ఎన్నికలు నిర్వహించినా టీబీజీకేఎస్‌ను ఓడించుటకు సిద్ధంగా ఉన్నందున ఎన్నికలు నిర్వహించుటకు ముందుకు రావటం లేదని అన్నారు. ఎన్నికల తేదీ ప్రకటించని పక్షంలో జాతీయ సంఘాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలని యాజమాన్యంను డిమాండ్ చేశారు. 11వ వేతన ఒప్పందం అమలు విషయంలో జరుగుతున్న జాప్యంను నిరసిస్తూ కార్మికులు మరో సమ్మెకు సిద్ధం కావాలని, గత ఏడాది జూలై నుండి 11వ వేతన ఒప్పందం అమలు కావాల్సి ఉండగా వాయిదా వేస్తూ కోలిండియా యాజమాన్యం జాప్యం చేస్తుందని అన్నారు. డీపీ గైడ్‌లైన్స్ పేరుతో ఒక సీనియర్ కార్మికుడి వేతనం ఒక జూనియర్ అధికారి కంటే తక్కువ ఉండాలని ప్రతిపాదించటం హేయమైన చర్య అని అన్నారు. ఇలా చేయటం రాజ్యాంగ ఉల్లంఘన అవుతుందని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతన సవరణ జరగాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా ప్రతిపాదించటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. దేశంలోని బొగ్గు రంగ పరిశ్రమను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమ్మివేయాలని ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్న క్రమంలో సింగరేణి సంస్థను ప్రవేటీకరణ చేసి లాభం పొందాలని తెలంగాణ సర్కార్ చూస్తుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి ఆర్థిక వనరులను ప్రభుత్వ అవసరాలకు వాడుకుంటూ వేలకోట్లు చెల్లించకుండా నూతన గనులను చేపట్టకుండా దివాలా తీయించి ప్రవేట్ వారికి అప్పగించుటకు సిద్ధంగా ఉందన్నారు. సింగరేణి సంస్థ మనుగడ, కార్మికుల వేతన ఒప్పందంలో జాప్యంను నిరసిస్తూ సమ్మెకు సిద్ధం కావాలని బుచ్చయ్య కోరారు. ఈ సమావేశంలో డిప్యూటి జనరల్ సెక్రటరి రఘుపతిరెడ్డి, ఫిట్ సెక్రటరి బండి శ్రీనివాస్, నాయకులు రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్‌ల సమస్యలు పరిష్కరించాలి

భూపాలపల్లి, మార్చి07, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్‌ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీఐటియు అనుబంధ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు కంపేటి రాజయ్య, బందు సాయిలు, చెన్నూరు రమేష్, మెట్టు కొండ లక్ష్మి డిమాండ్ చేశారు. మంగళవారం వారు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కంటివెలుగు, లెప్రసీ, టీబీ డబ్బులను వెంటనే చెల్లించాలని, 2023 జనవరి నెలలో నిర్వహించే కంటి వెలుగు పనికి అదనంగా డబ్బులు చెల్లించాలని, ఆశాలకు పనిభారం తగ్గించాలని, అర్హత కలిగిన ఆశ వర్కర్‌లను ఏఎన్‌ఎంలుగా భర్తీ చేయాలని కోరారు. కేంద్రం అందజేసిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు రూ. 1000 చొప్పున 16 మాసాల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. క్వాలిటితో కూడిన యూనిఫాం అందజేయాలని, జిల్లా ఆసుపత్రిలో రెస్ట్ రూం కేటాయించాలని, అధికారుల వేదింపులు మానుకోవాలని, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అన్ని పథకాలను ప్రజల వద్దకు తీసుకువెళుతున్న ఆశా వర్కర్‌ల డిమాండ్లను సానుకూలంగా స్పందించి అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటియు నాయకులు కంపేటి రాజయ్య, సరిత, వసంత, మంగ, వినోద, దుర్గాకుమారి, జయప్రద, రాజేశ్వరి, సఫీయ, నాగలత, దీప, శారద తదితరులు పాల్గొన్నారు.

## హాత్ సే హాత్ జూడో యాత్రపై పాతలింగాలలో సన్నాహక సమావేశం

కామేపల్లి, మార్చి 7 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం పాతలింగాల గ్రామంలో బుధవారం ఉదయం 9 గంటలకు టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్ రెడ్డి సారథ్యంలో భారత్ జూడో యాత్రకు సంఘీభావంగా ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు నిర్వహించనున్న హాత్ సే హాత్ జూడో పాదయాత్రపై సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి మంగళవారం తెలిపారు.

# ఘనంగా రంగుల హోలీ సంబురాలు





గార్ల, మార్చి7 (ప్రభాతవార్త):
ప్రకృతి పరమైన వివిధ రంగులను, కుంకుమలను చల్లుకొని మండలంలోని యువతి యువకులు, మహిళలు, ప్రముఖులు, నాయకులు, మండలంలోని వివిధ గ్రామాలలోను, స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఎస్సై బాణోత్ వెంకన్న, పోలీస్‌సిబ్బంది మంగళవారం ఆనందోత్సవాల నడుమ రంగులహోళిని ఘనంగా జరుపుకున్నారు. ప్రతియేటా పౌర్ణమికి ముందు రోజు పరమేశ్వరుడు తన మూడోకన్ను తెరిసి కాముడిని భస్మీపటలం చేసినందుకు ప్రతి యేటా హోళి ముందు రోజు రాత్రి కాముడిని దహనం చేయడం ఆనవాయితిగా వస్తుందని పురాణాలు చెప్పుతున్నట్లు ప్రముఖులు పెర్కొన్నారు. పిల్లలు వారం పాటు ఆడుకున్న హోళి కర్రలతోను, యువత, ప్రజలు పౌర్ణమి సోమవారం రాత్రి కాముడిని గడ్డితో బొమ్మను చేసి దహనం చేయడం మరుసటి రోజున హోళి జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. మండల కేంద్రంలో వివిధ పార్టీల నాయకులు, యువత, ప్రముఖులు, బావలు, మరిధి, వదిన మరదల్లు వరస, స్నేహితులు ఒకరి నోకరు కలుసుకొని రంగులు చల్లుకొని హోళిపండుగను సంబురంగా జరుపుకున్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణంలో ఎస్సై బాణోత్ వెంకన్న మండల ప్రజాలకు శుభాకాంక్షలు తెలిపి పోలీస్ సిబ్బందితో మర్యాదపూర్వకంగా రంగులు చల్లుకొని హోళి స ంబురాలు చేశారు. గోపాలపురం గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు నాయకులు, మండల,గ్రామప్రజలకు హోళిశుభాకాంక్షలు తెలిపి సంబురంగా హోళిజరుపుకున్నారు. మండల కేంద్రంలో తెలంగాణ యాదవమహసభ జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజు యువత మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలుపుతు రంగులు చల్లుకొని మండల ప్రజలకు హోళీ శుభాకాంక్షలు తెలిపారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా హోళీ పండుగను ఆనందంగా జరుపుకున్నారు.

## రంగురంగుల హోళీ వేడుకలు

డోర్నకల్,మార్చి07,(ప్రభాతవార్త):
ప్రతి యేట హోళీ పండుగ వచ్చిందంటే కులమతాలకు అతీతంగా, చిన్నాపెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరు వేడుకల్లో పాల్గొని రంగురంగుల కలర్లతో ఒకరిపై ఒకరు చల్లుకుంటూ వేడుకలను జరుపుకుంటారు. దానిలో భాగంగానే మంగళవారం మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు హోళీ పండుగను ఎంతో వైభవంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.



## ఘనంగా హోళీ వేడుకలు

మరిపెడ,మార్చి07,(ప్రభాతవార్త):
మున్సిపాలిటీ కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు మంగళవారం ఆనందోత్సవాల మద్య ఘనంగా నిర్వహించుకున్నారు. చిన్నపిల్లలు, మహిళలు, యువకులు ఒకరిపై ఒకరు చల్లుకొని మున్సిపాలిటీ పట్టణంలో ద్విచక్ర వాహనాలపై హుషారుగా ప్రయాణిస్తూ స్నేహితులు, సన్నిహితులతో పండుగవాతావారణంలో సంబరాలు అంబరాన్ని అంటేలా జరుపుకున్నారు. చిన్నాపెద్ద తేడా లేకుండా ఒకరి తలపై ఒకరు కోడిగ్రుడ్లను కొట్టుకొని ఆనందాన్ని పంచుకున్నారు. విందులు ఏర్పాటు చేసుకొని సహపంక్తి భోజనాలు చేశారు.

## కురవిలో ఘనంగా హోళీ సంబురాలు

కురవి, మార్చి07,(ప్రభాతవార్త): కురవి మండలకేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం హోళీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నాపెద్దా తారతమ్యం లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ కులమతాలకు అతీతంగా హోళీ వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొని అంగరంగ వైభవంగా హోళీ వేడుకలు నిర్వహించుకున్నారు.

# పంటలు చేతికందే వరకు సాగర్ జలాలు ఇచ్చేలా కృషి: సండ్ర

కల్లూరు, మార్చి 07, (ప్రభాతవార్త
రైతు సమస్యలపై సాగర్ ఆయకట్టు రైతులు చెప్పిన పలు సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు గృహంలో జరిగిన దైవ కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ మండల పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాగర్ జలాలు చివరి వరకు అందేలా అధికారులు, సంబంధిత మంత్రితో మాట్లాడుతానని, రైతులను అన్ని విధాలు ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, డిసిసిబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, ఎఎంసి వైస్ చైర్మన్ కాటనేని వెంకటేశ్వరరావు,పోచారం సొసైటి చైర్మన్ నర్వనేని అంజయ్య, సర్పంచ్ పాలెపు లక్ష్మీకాంతమ్మ, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, మండల సెక్రటరి కొరకొప్పు ప్రసాద్, నాయకులు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా హోళీ వేడుకలు

కల్లూరు, మార్చి 07, (ప్రభాతవార్త
కల్లూరు మండలంలో బంజారాలు, గిరిజనులకు శతాబ్దాల నాటి సాంప్రదాయ వేడుకల్లో ఒకటైన హోళీ సంబరాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. చిన్నా, పెద్ద తారతమ్యం లేకుండా యువతీ యువకులు, చిన్నారులు రంగులు పూసుకుంటూ, సాంప్రదాయ నృత్యాలు చేస్తూ వీధుల్లో ఉత్సాహంగా, ఉల్లాసంగా పాల్గొన్నారు. హోళీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, నాయకులు పాల్గొని హోళీ శుభాకాంక్షలు తెలిపారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## ఉల్లేపల్లిలో ఘనంగా మల్లన్న కళ్యాణం



మరిపెడ,మార్చి07,(ప్రభాతవార్త):
మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడ మండలం ఉల్లెపల్లి గ్రామంలో సుప్రసిద్ధ స్వయంబు మల్లిఖార్జునస్వామి ఆలయంలో మంగళవారం కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ వంశపారంపర్య నిర్వాహకులు రామడుగు అమృతరావు-సునీత దంపతుల ఆధ్వర్యంలో కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలో వివిధ గ్రామాల ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా హోళీ పండుగ సంబరాలు



ఖిలా వరంగల్,మార్చి07,(ప్రభాతవార్త):
హోళీ పండుగ వేడుకలను పురస్కరించుకొని నగరమంతా రంగురంగుల హరివిల్లుతో మంగళవారం పోపా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. అనంతరం పోపా సంఘ రాష్ట్ర అధ్యక్షుడు శ్యామంతుల శ్రీనివాస్‌తో పాటు మరికొంతమంది ప్రతినిధులను హోళీ వేడుకలను పురస్కరించుకొని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుండు కామేశ్వర్, గోపికొండ సుధాకర్, మాటేటి అశోక్‌కుమార్, వట్నాల సత్యనారాయణ, గుండేటి సతీష్, శ్యామంతుల శ్రీధర్,సంజీవ, శ్రీనివాస్, సదానందం, ఇంజపూరి వెంకటేశ్వర్లు, రాజగోవిందు,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతి కోసమే ప్రభుత్వం



ఖిలా వరంగల్,మార్చి07,(ప్రభాతవార్త):
సమాజంలో మహిళల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్దితో పనిచేస్తుందని 42వ డివిజన్ కార్పోరేటర్ గుండు చందనపూర్ణచందర్ అన్నారు. మంగళవారం రంగసాయిపేటలోని మహిళాశక్తి భవన్‌లో శాంభవి మహిళా సంక్షేమ మండలి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ. అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడమే కాకుండా ప్రతి ఒక్క మహిళ ఆ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. మహిళలందరు స్వయం శక్తితో పైకి రావాలని అందరికి అందుబాటులో ఉంటూ తనవంతు సహకారాన్ని అందిస్తానని పెర్కొన్నారు. ఈ వేడుకల్లో మండలి అధ్యక్షులు మాడిశెట్టి కవిత, ఉపాధ్యక్షులు బక్కి రమాదేవి, ప్రధానకార్యదర్శి రాధిక, కోశాధికారి అమరావతి, పద్మ, కవిత, జయ తదితరులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ వ్యవస్థ

**దోమలతో ఇబ్బంది పడుతున్న స్థానికులు**
**డివిజన్ సమస్యలు పట్టించుకోని జవాన్**
**శుభ్రం ఎక్కడ అంటున్న స్థానికుడు నాగరాజు**



ఖమ్మం కార్పొరేషన్, మార్చి 7, ప్రభాతవార్త : ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక 39వ డివిజన్‌లో తపాలా మసీద్ వెనుక భాగంలో దూది పీరి కొట్టం దగ్గర డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో దోమలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు డివిజన్ స్థానికులు తెలిపారు. మీరు ఎంతగానో మెచ్చు కుంటున్న జవాన్ పాషా మెయిన్ మెయిన్ సెంటర్‌లో శుభ్రం చేయిస్తూ అధికారులు కు మెచ్చు కొనే విధంగా డ్రైనేజీ పనులు శుభ్రం చేస్తూ కొన్ని గల్లీలో మాత్రం ఎటువంటి శుభ్రం అనేది లేకుండా స్థానికులు లని తీవ్ర ఇబ్బందులు కు గురి చేస్తున్నారు. పని విషయంలో వర్కర్స్ నటనలో చాలా అద్భుతంగా ఉంటున్నారు. అందరూ తిరిగే మెయిన్ రోడ్లు మీద మంచిగా నీటుగా ఊడవడం డ్రైనేజీ శుభ్రం చేయడం లాంటి చేస్తున్నారు. గల్లీలో ఏ అధికారులు తిరగరు కాబట్టి ఎవరు చూడరు అనుకొని 39వ డివిజన్ కొన్ని గల్లీలో మాత్రం శుభ్రం అనేది ఉండదు. 39వ డివిజన్‌లో పనిచేస్తున్న కార్మికులు మెయిన్ రోడ్లు మీద మంచిగా ఉడుస్తుంది. కానీ గల్లీలో మాత్రం రోడ్లమీద చెత్తాచెదారం ఉన్నా కూడా పైన పైన ఉడుస్తూ ఉంటుంది. మెయిన్ రోడ్లు మీద ఉన్న డ్రైనేజీ పనులు మంచిగా చేస్తూ గల్లీలో మాత్రం పైన పైన కనబడుతున్న చెత్తాచెదారం తీస్తూ ఉంటారు. జవాన్ పాషా కూడా చూసి చున్నట్టుగా ఉంటున్నారు. ఇదే విషయాన్ని డివిజన్ ప్రజలు పలుమార్లు జవాన్ కు విన్నవించుకున్న ఎలాంటి ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున ఇకనైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి డివిజన్ జవాన్ పాషా పై తగు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



# మహిళా సిబ్బంది ఘనంగా హోలీ సంబరాలు

ఖమ్మం కార్పొరేషన్, మార్చి 7, ప్రభాతవార్త : ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం నందు నగర మేయర్ పునుకొల్లు నారజ పిలుపుమేరకు స్థానిక కార్పొరేటర్లు ఉప మేయర్‌తో కలిసి మంగళవారం హోలి పండుగ ఘనంగా నిర్వహించినారు. మహిళా సిబ్బంది, సహాయ కమిషనర్ మల్లేశ్వరితో కలిసి ఆటపాట ఆడి హోలి శుభాకాంక్షలు తెలిపారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను పండుగలు చాటి చెబుతాయని పేర్కొన్నారు. భారతదేశంలో మనం జరుపుకునే పండుగలు ఎంతో గొప్పవని, ప్రతి పండుగకు ఒక ప్రత్యేక విశిష్టత ఉందన్నారు. హోలీ వేడుకలను ప్రతి సంవత్సరం దేశం మొత్తం ఎంతో ఘనంగా జరుపుకుంటున్నారని తెలిపారు. సాంప్రదాయాల గురించి తెలియజె ప్పాల్సిన అవసరం ఉందని సరదాల హోళీ నాడు సహజమైన రంగులనే వాడుదాం సప్తవర్ణాల సంబురాన్ని సంతోషా లతో జరుపుకోవాలని నగర ప్రజలం దరికీ, మీ కుటుంబ సభ్యులందరికీ హోళీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.





## రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు



ఖానాపురం, మార్చి 7, ప్రభాతవార్త

ఎదురెదురుగా వస్తున్న వాహనాలు ప్రమాదవశాత్తు ఢీకొ నడం తో పలువురికి గాయాలైన సంఘటన మండలంలోని మంగళవారి సబ్‌స్టేషన్ వద్ద మంగళవారం చోటుచేసుకుంది. ఎస్ఐ తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం హన్మకొండకు చెందిన పద్మ,పద్మావతి, సహజ్‌లు పని నిమిత్తం మహబూబాబాద్ వైపు వెళుతుండగా మహబూబాబాద్ నుండి నిర్మల్ వైపుకు వెళుతున్న మరో కారు ప్రమాదవశాత్తు ఢీకొన్నాయని తెలిపారు. ఈ సంఘటనలో పలువురికి గాయాలు కాగా వారిని పోలీసు వాహనంలోనే నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రారంభమైన లక్ష్మీనర్సింహస్వామి జాతర వేడుకలు



చెన్నారావుపేట, మార్చి 7, ప్రభాతవార్త

మండలంలోని పదహారుచింతల్‌తండా గ్రామ పరిధిలోని నక్కలగుట్ట లక్ష్మీనర్సింహస్వామి జాతర వేడుకలు మంగళవారం ప్రారంభమయ్యాయి. హోలి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారి జాతర వేడుకలు ఉదయం నుండే మొదలయ్యాయి. ఇందులో భాగంగా బోడమాణిక్యతండ సర్పంచ్ బోడ ఆనంద్‌నాయక్ జాతర వద్దకు చేరుకొని స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే వివిధ గ్రామాలు, గిరిజన తండాల నుండి భక్తులు తరలివచ్చారు. సర్పంచ్ వెంట తండావాసులు, బోడ రాజన్న, బోడ వెంకన్న, సునిల్, జంకర్, బన్ని తదితరులు పాల్గొన్నారు.

## పేదోన్ని వంచిస్తూ... పెద్దోనికి వంత పాడుతున్న ప్రభుత్వం



చెన్నారావుపేట, మార్చి 7, ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదోడిని వంచిస్తూ.. పెద్దోనికి వంత పడుతుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య అన్నారు. మండలంలోని లింగగిరి గ్రామంలో గుడిసెలు వేసుకున్న ప్రాంతాన్ని పరిశీలించిన పిమ్మట తన ప్రసంగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్రంగా మండిపడ్డారు. తొమ్మిది సంవత్సరాలుగా పేదలను మభ్యపెడుతూ... పబ్బం గడుపుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇకనైనా బుద్ధితెచ్చుకొని ఇల్లు జాగలు లేని నిరుపేదలకు ఇంటి జాగతో పాటు నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటరాములు, సిపిఎం జిల్లా సభ్యులు నమిండ్ల స్వామి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి శారదలు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై వృద్ధుడు అత్యాచారయత్నం

**-పోలీసుల అదుపులో వృద్ధుడు**

నల్లబెల్లి, మార్చి 7, ప్రభాతవార్త

ఓ మైనర్ బాలికపై కన్ను మిన్ను కానని వృద్ధుడు హత్యాచారా యత్నానికి పాల్పడిన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నాగరాజుపల్లి శివారు పంతులు పల్లె గ్రామంలో చోటు చేసుకుంది. బాధిత బాలిక కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం నాగరాజుపల్లి శివారు పంతులుపల్లి గ్రామానికి చెందిన 8 సంవత్సరాల మైనర్ బాలిక తన ఇంటి సమీపంలో ఉన్న కిరాణం షాపు వద్దకు వెళ్లి బిస్కెట్ ప్యాకెట్ తీసుకొని వస్తున్న క్రమంలో ఈ బాలిక ఇంటి పక్కన ఉన్న ఇదే గ్రామానికి చెందిన గూడ రాజయ్య అలియాస్ రాజిరెడ్డి అనే 70 సంవత్సరాల వృద్ధుడు ఆ బాలికను ఇంట్లోకి తీసుకెళ్లి పల్లి గింజలు తినిపిస్తూ ఈ బాలికపై హత్యాచార యత్నానికి పాల్పడే క్రమంలో బాలిక తల్లి బాలిక కోసం వెతుకులాడే క్రమంలో ఆ బాలిక కేకలు వేస్తూ వృద్ధుడి ఇంట్లో నుండి బయటకు ఏడుస్తూ రావడం పలువురిని కంట తడి పెట్టించింది. ఈ సంఘటనపై బాలిక కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని వృద్ధుని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలిం చినట్లు స్థానిక పోలీసులు పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు తరుచు జరుగుతున్నాయని మరోమారు పునావృతం కాకుండా ఉండాలంటే నిందితులను కఠినంగా శిక్షించడంతో పాటు బాలికలకు మహిళలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని పలు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

## ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-వైద్యాధికారి సరోజ**

చెన్నారావుపేట, మార్చి 7, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నేటి నుండి ప్రారంభిస్తున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల మహిళలు ఉపయోగించుకోవాలని వైద్యాధికారి సరోజ పిలుపునిచ్చారు. ముఖ్యంగా లైంగికంగా వచ్చే అంటువ్యాధులు, మూత్ర నాళాలతో వచ్చే ఇన్ఫెక్షన్లు, గర్భకోశ, ముఖ ద్వారా ఇన్ఫెక్షన్లు, క్యాన్సర్, విటమిన్‌లోపం, పోషకాహారం, తదితర మహిళల సమస్యల పరిష్కారం కోసం ప్రతి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు నిర్వహించి అనుమానితులను జిల్లా ఆసుపత్రికి పంపిస్తామని తెలిపారు. పరీక్షల అనంతరం ఆరోగ్య సలహాలు అందించి మందులు పంపిణీ చేయనున్నట్లు ఆమె తెలిపారు.

## మండల కేంద్రంలో హోలీ సంబరాలు

**వేడుకలలో పాల్గొన్న పీవో, ఏఎస్పీ**

ఏటూర్‌నాగారం,మార్చి 07, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. రంగు రంగ ల కోలాహలంతో చిన్నా , పెద్దా తేడా లేకుండా హోలీ సంబరాలలో ముని గి తేలారు.రంగులు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ యువత ఉదయం నుంచి హోలీ సంబరాలలో పాల్గొన్నారు. ఈహోలీ వేడుకలలో స్థానిక ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అంకిత్ ఐఏఎస్, ఏఎస్పీ సంకీత్ , సీఐ రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదంలో ఇల్లు దగ్ధం

**గూడూరు, మార్చి 7, ప్రభాతవార్త**

ఇంట్లో విద్యుత్ వైరింగ్‌కు సంబంధించిన వైర్ల నుండి మంటలు చెలరేగడంతో ఇల్లు పాక్షికంగా దగ్ధమైన సంఘటన పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో మంగళవారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. చంద్రుగూడెం ప్రాంతంలోని చింతం వీరభధ్రయ్య (దివంగత విశ్రాంత అటవీ ఉద్యోగి) ఇంట్లో విద్యుత్ వైరింగ్‌కు చెందిన కొన్ని వైర్లు షాట్‌సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగడంతో అవి ఇంటి పైకప్పుకు అంటుకొని రెండు గదులు పాక్షికంగా దగ్ధమయ్యాయి. పొగతో కూడిన మంటలు రావడంతో గమనించిన పరిసర ప్రాంత వాసులు ఒక్కసారిగా అక్కడికి చేరుకొని మంటలు ఆర్పే ప్రయత్నం చేసారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పినట్లయింది. ఈ సంఘటనలో ఇంట్లో అద్దెకున్న వారికి చెందిన కొన్ని చీరెలు, ఫ్యాన్లు, మంచాలు దగ్ధమయ్యాయని, చీరెల్లో దాచి ఉంచిన రూ. 45వేల కరెన్సీ కూడా కాలిపోయిందని భాధితులు తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక వాహనం కూడా అక్కడికి చేరుకోగా సిబ్బంది తమ సేవలందించారు. విశయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ రమేష్‌నాయక్‌తో పాటు పలువురు అక్కడికి చేరుకొని భాధితులతో మాట్లాడి జరిగిన సంఘటన గురించి తెలుసుకున్నారు. ప్రభుత్వ పరంగా తగిన సాయమందేవిధంగా చూస్తామని ధైర్యం చెప్పారు.



# పేదల హక్కుల కొరకు పోరాడిన నాయకుడు



**కేసముద్రం, మార్చి 7, ప్రభాతవార్త**

పేదల హక్కుల కొరకు తన తుదిశ్వాస వరకు పోరాడిన సిపిఎం నాయకుడు వై.వెంకటయ్య ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాడని ఆ పార్టీ జిల్లా కమిటి సభ్యుడు మార్తినేని పాపారావు అన్నారు. కేసముద్రం మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన వెంకటయ్య ప్రథమ వర్థంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాటాడారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాపారావు మాట్లాడుతూ పాకుర్తి నియోజకవర్గంలో పార్టీ నిర్మాణం, ఉమ్మడి జిల్లాలో వ్యవసాయ కార్మికులు, పేదల హక్కుల కోసం కృషి చేసాడని, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఆయన అందించిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో జల్లె జయరాజ్, గొడిశాల వెంకన్న, నీరుటి జలేంధర్, ఎండి పాషా, పి.పుల్లారెడ్డి, నూకల లక్ష్మణ్, భూక్య నెహ్రూ పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా శ్రీవేణుగోపాలుని కళ్యాణం

**-తరలివచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు**

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 7 ః**

మండలంలోని రామానుజవరం గ్రామంలో పవిత్ర గోదావరి నది ఒడ్డున గల శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో స్వామి కళ్యాణ మహోత్సవాన్ని మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి మణుగూరు, పినపాక, అశ్వాపురం మండలాల నుండి భారీ సంఖ్యలో భక్త జనం తరలి వచ్చారు. అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నానిబాబు, సత్యనారాయణ, నర్సింహ, సాంబ, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, కృష్ణ, శంకర్, కటుకూరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



మణుగూరులో...

మణుగూరు గ్రామంలో శ్రీరుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత ఘనంగా మంగళవారం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కందిమల్ల రామయ్య, కొండల్‌రావు, కందిమల్ల శ్రీనివాసరావు, ఉడతానేని నర్సింహారావు, ఎలమాటి పూర్ణచందర్, నెల్లూరి నర్సింహారావు, తోటకూర గోపయ్య, ప్రకాష్, గురుమూర్తి, నర్సయ్య, పాతూరి వెంకన్న, దొడ్డపనేని మధు, కటుకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణం

**దమ్మపేట రూరల్ , ప్రభాతవార్త :**

మండల పరిదిలోని గొర్రెగుట్ట గ్రామంలో స్వయంభూ గా వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దివ్యకళ్యాణం మంగళవారం వైభవంగా జరిగింది. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మందలపల్లి గ్రామానికి చెందిన అడపా రామ కృష్ణారావు నిర్వహణలో వేదపండితులు విజయ సారధి వారిచేత గండుగులపల్లి కి చెందిన తుమ్మల చెన్నారావు వాణీ దంపతుల కుమార్తెలు యర్రానమ్రత,కిరణ్ కుమార్ దంపతులు , జాస్తి లక్ష్మీ ,కన్నయ్య దంపతుల చేత కళ్యాణాన్ని వైభవోపేతంగా రెండుగంటలపాటు జరిపించారు. కనుల విందుగా ఉన్న ఈ మహోత్సవాన్ని తిలకించడానికి పరిసర ప్రాంత వాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు దంపతులు ఆలయానికి విచ్చేసి కళ్యాణం జరిపించిన దంపతుల జంటలను ఆశీర్వదించారు. కళ్యాణ వైభవాన్ని భక్తులు తిలకించినా, కార్యక్రమంలో పాల్గొన్న వారికి కోటి జన్మల పుణ్యఫలం సిద్దిస్తుందని భక్తుల విశ్వాసం. కార్యక్రమంలో జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, వైస్ యంపిపి దారా మల్లికార్జునరావు, యర్రా వసంతరావు, కమిటీ సభ్యులు రమణ, దనేకుల కృష్ణారావు, రామచంద్రం, ఓబుల సత్యం, స్థానిక గ్రామస్థులు అత్తులూరి వెంకటరామారావు, పురుషోత్తమరావు, పసుమర్తి రామభద్రరావు, పాల్గొన్నారు.






## ఘనంగా హోలీ సంబురాలు



**దమ్మపేట, మార్చి 7 ప్రభాతవార్త**

దమ్మపేట మండల వ్యాప్తంగా హోలీ వేడుకలను ప్రజలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుండి చిన్న, పెద్ద తేడా లేకుండా వివిధ రకాల రంగలను ఒకరినొకరు జల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలను తెలుపుకున్నారు. యువతీ యువకులు, చిన్నారులు, తదితరులు మండల కేంద్రం దమ్మపేటతో పాటు మండలంలోని మల్కారం, పట్వారిగూడెం, గండుగులపల్లి, సుధాపల్లి, మల్లారం, మొద్దులగూడెం, ముష్టిబండ తదితర గ్రామాల్లో ప్రజలు ఉత్సాహంగా హోలీ వేడుకలను జరుపుకున్నారు. కులమతాలకు అతీతంగా వేడుకలను చేసుకున్నారు.

## అవినీతి దోపిడి పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించాలి



**దమ్మపేట, మార్చి 7 ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వ అవినీతి దోపిడి పాలనకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి అమర్లపూడి రాము పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని గండుగులపల్లి, లింగాలపల్లి గ్రామాలలో హైదరాబాద్‌లో మార్చి 10న జరుగు సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో ఆమోదించిన కొద్దిపాటి హక్కులు కూడా ప్రజలకు నేటికి అందలేదన్నారు. మరోపక్క నిరుద్యోగం, పేదరికం పెరిగిపోతుందని, మత విద్వేషాలను పెంచి పోషించే విధంగా మోడీ ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. కేంద్రం దేశ ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని కార్పొరేట్ శక్తులకు కట్టపెడుతుందన్నారు. ఈ క్రమంలో 10న జరిగే సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాక రమేష్, నారాయణ, గిరి, సీతారాములు, శ్రీను, వసంతరావు, ఆదినారాయణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేటలో హోలీ వేడుకలు



**అశ్వారావుపేట రూరల్, మార్చి 07 ప్రభాతవార్త**

అశ్వారావుపేట మండల వ్యాప్తంగా మంగళవారం హోలీ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు, పెద్దలు చిన్న, పెద్ద తేడా లేకుండా వివిధ రకాల రంగలను ఒకరినొకరు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలను తెలుపుకున్నారు. యువతీ యువకులు, చిన్నారులు, తదితరులు మండల కేంద్రం అశ్వారావుపేటతో పాటు మండలంలోని పేరాయిగూడెం, నారంవారిగూడెం, అచ్యుతాపురం, గుర్రాలచెర్వు, ఊట్లపల్లి, వినాయకపురం, నారాయణపురం, కొత్తూరు, అనంతారం తదితర గ్రామాల్లో ప్రజలు ఉత్సాహంగా హోలీ వేడుకలను జరుపుకున్నారు.

# మహబూబాబాద్‌లో ఘనంగా హోలీ వేడుకలు

**మహబూబాబాద్,మార్చి07,ప్రభాతవార్త:** మహబూబాబాద్ జిల్లాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులతో కలసి ఎమ్మెల్యే శంకర్‌నాయక్ హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. పార్టీ నాయకులు ఎమ్మెల్యేకు రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు తన క్యాంపు కార్యాలయంలో మహిళా నాయకురాళ్లతో, బీఆర్ఎస్ నాయకులతో హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. కుల,మతాలకు అతీతంగా ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కె.శశాంక, ఎస్పీ శరత్‌చంద్రపవార్‌లు ఒకరికిఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ వేడుకలు జరుపుకున్నారు. అనంతరం తొటి ఉద్యోగులతో కలెక్టర్, ఎస్పీలు నృత్యాలు చేసి అలరించారు. జిల్లా కార్యాలయ అధికారులు పాల్గొని కలెక్టర్,ఎస్పీతో హోలీ వేడుకల్లో పాల్గొని రంగులు చల్లుకున్నారు. జిల్లాలోని వివిధ కార్యాలయాల్లో అధికారులు రంగులు చల్లుకొని హోలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. హోలీ పండుగ అందరి జీవితాల్లో సంబరాలు తీసుకరావాలని, ఆనంద పరిమళాలతో నిండిపోయి అందరి జీవితాలు సుఖసంతోషాలతో సాగిపోవాలని ప్రజలు కోరుకున్నారు. అలాగే మున్సిపాలిటీలోని అన్ని వార్డుల ప్రజలు చిన్నా,పెద్ద లేకుండా ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ అంగరంగ వైభవంగా వేడుకలు జరుపుకొని శుభాకాంక్షలు తెలుపుకొని మానుకోటను రంగులమయం చేశారు.





# అనాథలుగా ఉన్న క్రీడామైదానాలు

## నాటిన మొక్కలకు రక్షణ కరువు
## లక్షలు వెచ్చించినా ప్రయోజనం లేదు
## 'క్రీడా'కారులకు ఉపయోగంలేని మైదానాలు

**మహబూబాబాద్ రూరల్,ప్రభాతవార్త:** గతంలో ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్రీడామైదానాలు ఇప్పుడు గ్రామీణ క్రీడలకు ఉపయోగం లేకుండా నిరుపయోగంగా మైదానాలు దర్శనమిస్తున్నాయి. కారణం ఉపాధిహామి పథకం ద్వారా చేపడుతున్న ఈ క్రీడామైదానాలను పూర్తిస్థాయిలో నిర్మాణం చేయాలంటే సర్పంచ్‌లు ముందుకు రాని పరిస్థితి. లక్షల్లో ఖర్చుపెట్టి క్రీడామైదానాలు ప్రభుత్వ జీవో ప్రకారం చేపడితే సకాలంలో బిల్లులు రాక తెచ్చిన అప్పులు తీర్చలేమంటూ ఆందోళనతో ముందుకు వచ్చి మైదాన నిర్మాణ పనులను చేపట్టడంలేదని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే మహబూబాబాద్ మండలంలోని కొత్త,పాత గ్రామపంచాయతీలు మొత్తం 41ఉండగా అందులో 20మాత్రమే కొంత క్రీడామైదానాలు పూర్తికాగా మరికొన్ని పూర్తికావాల్సి ఉన్నాయి. ఇప్పటికే పనులు చేపట్టని 6క్రీడామైదానాలు ఉండగా పూర్తిచేసిన పనులకు సంవత్సరాలు గడిచినా బిల్లులు రాకపోవడంతో మిగతా గ్రామాల సర్పంచ్‌లు క్రీడామైదానాలను నిర్మాణం చేద్దామంటే భయపడుతున్నారు. అయితే కొన్ని క్రీడామైదానాలలో ఆగమేఘాల మీద నామకరణ బోర్డులు, మైదానం చుట్టూ రకరకాల మొక్కలు, మట్టితో చదునుచేసి ప్రజాప్రతినిధులచే ప్రారంభోత్సవాలు చేపట్టారు. ఇప్పుడు ఆ క్రీడామైదానాలలో నాటిన మొక్కలకు రక్షణ లేక పూర్తిగా ఎండిపోయాయి. ప్రభుత్వం లక్షల్లో ఖర్చుచేసి మైదానాలను పచ్చదనంగా తీర్చిదిద్దాలని ఆదేశాలు ఉన్నప్పటికీ నాటిన మొక్కలనే కాపాడలేక పోతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి క్రీడామైదానంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వాలీబాల్, ఖోఖో కోర్టు, ఎక్సర్‌సైజ్ పరికరాలు ఏర్పాటు చేసి గ్రామీణప్రాంత క్రీడాకారులకు ఉపయోగపడేవిధంగా నిర్మాణం చేయాల్సి ఉండగా ప్రభుత్వం నుండి వచ్చే నిధులు సకాలంలో అందక పనులు చేద్దామన్నా సర్పంచ్‌లు ముందుకు రావడంలేదని అధికారులు అంటున్నారు. ఇది ఇలా ఉండగా ప్రభుత్వం చేపట్టిన మైదానాల నిర్మాణ పనులు త్వరితగతిన చేపట్టి క్రీడాకారులకు ఉపయోగపడేవిధంగా చర్యలు చేపట్టాలని గ్రామీణప్రాంత ప్రజలు కోరుతున్నారు.






# వానకొండయ్య లక్ష్మీనరసింహస్వామివారి కళ్యాణంలో పాల్గొన్న మంత్రి





**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం వానకొండయ్య లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణంలో రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య హాజరయ్యారు. ముందుగా మంత్రి దయాకర్‌రావు కోలాటం ఆడుతూ, చిడతలు వాయిస్తు డప్పుకొడుతూ ఉత్సాహం నింపారు. ఈసందర్భంగా దేవాలయ పూజారులు పూర్ణకుంభస్వాగతం పలుకగా, స్వామివారికి మంత్రి దయాకర్‌రావు పట్టువస్త్రాలు, తలంబ్రాలను స్వామివారికి సమర్పించారు. అనంతరం వానకొండయ్య లక్ష్మీనరసింహస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం మంత్రి మాట్లాడుతూ ముందుగా ప్రజలందరికి హోలీపండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. వానకొండయ్య జాతరకు మంచి ప్రాశస్త్యం ఉందని, ఈ ప్రాంతం చారిత్రాత్మకమైనదని, హోలీపండుగ నాడు ప్రారంభమై ఉగాదివరకు జరిగే జాతర అని, లక్ష్మీ నరసింహస్వామి వారి మహిమాన్వితులు వారి ఆశీస్సులతో ఎమ్మెల్యే, మంత్రి అయ్యానని, సీఎం కేసీఆర్ నేతృత్వంలో మన ప్రాంతంలో ఆలయాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే భక్తుల సౌలభ్యంకోసం ఘాట్‌రోడ్డు నిర్మించాం అని, పాలకుర్తి నియోజకవర్గాన్ని నభూతో నభవిష్యత్ అనేలా అభివృద్ధి చేస్తున్నాం అన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిదులు, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# హోళీ వేళ...ఆనంద హేల...

## రంగులలో మునిగి తేలిన జనం

**గూడూరు/గంగారం/కేసముద్రం, మార్చి 7, ప్రభాతవార్త** గూడూరు మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం హోళీ సంబురాలు అంబరాన్నంటాయి. చిన్న పెద్ద, ఆడ మగ అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు రంగుల్లో మునిగి తేలారు. కేరింతలు కొడుతూ, రంగులు చల్లుకుంటూ వీధుల్లో తిరిగారు. మిత్రులు, బంధువులు, తెలిసినవారు పరస్పరం రంగులు చల్లుకొని హోళీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. యువకులైతే రెట్టించిన ఉత్సాహంతో కోడిగుడ్లకు కూడా పని చెప్పారు. సరదాగా ఫోటోలకు ఫోజులిచ్చారు. అధికారులు,ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, జర్నలిస్టులు సైతం ఈ సంబురాల్లో పాలుపంచుకున్నారు. గూడూరులో జరిగిన హోళీ వేడుకలు పట్టణంలోని ప్రధాన వీధుల్లో సందడి చేసాయి. గూడూరు సర్పంచ్ రమేష్‌నాయక్, జెడ్పీకోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, సిఐ యాసిన్, ఎంపిటిసి సభ్యుడు కత్తి స్వామితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు హోళీ సంబురాలతో ఎంజాయ్ చేసారు. కులమతాలకు అతీతంగా అందరు కలిసి రంగుల పండుగ చేసుకున్నారు. కొంతమంది యువకులు తమ నాయకుల ఇళ్లకు వెళ్లి వారితో కలిసి హోళీ సంబురాలు జరుపుకున్నారు.

### గంగారంలో...

గంగారం మండలంలో మంగళవారం హోళీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. అన్ని గ్రామాల్లో వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరు రంగుల పండుగలో పాలుపంచుకున్నారు. ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావు తోటి మహిళలతో కలిసి హోళీ జరుపుకున్నారు. రంగులు చల్లుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎంతో చారిత్రాత్మకమైన ఈ పండుగ అన్ని కుటుంబాల్లో ఆనందాన్ని నింపాలని కోరుకున్నారు.



### కేసముద్రంలో....

కేసముద్రం, ఇనుగుర్తి మండలాల్లోని పలు గ్రామాల్లో మంగళవారం హోలీ సంబురాలను ఆటపాటలతో ఘనంగా జరుపుకున్నారు. చిన్ననాటి మిత్రులు, పూర్వ విద్యార్థులందరు పండుగ వేళ ఒకచోట కలుసుకొని ఈ వేడుక జరుపుకున్నారు. రంగులు చల్లుకొని పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సనాతన సంస్కృతి సాంప్రదాయాలు క్రమంగా కనుమరుగవుతున్న తరుణంలో వాటని కాపాడుకోవడానికి ఇలాంటి వేడుకలు వేదికగా ఉంటాయని స్థానికులు శీలం సత్యనారాయణ, రవికుమార్‌లు అన్నారు. వయసుతో పని లేకుండా అందరు కలిసి హోలీ పండుగ జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.



